# వేగం కంటే ప్రాణం ముద్దు

**-యువత జర ఆలోచించి వాహనం నడుపు..,-వేగం తగ్గించి ప్రాణం కాపాడుకో...**

**-లైసెన్సు తీసుకో.. రోడ్డు భద్రత నిబంధనలుతెలుసుకో....**

**- భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య...**

**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్):**

వేగం కంటే ప్రాణం ముద్దు అని భద్రాచలం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య అన్నారు.భద్రాచలం కూనవరం రోడ్డు లో ఉన్న రవాణా శాఖ కార్యాలయంలో డ్రైవింగ్, లెర్నింగ్ లైసెన్స్ కొరకు వచ్చిన వాహనదారులకు శనివారం రోడ్డు భద్రత నిబంధనల జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూయువత కనీసం డ్రైవింగ్ లైసెన్స్ కూడా లేకుండ ఆ జాగ్రత్త, నిర్లక్ష్యంతో వాహనాలు నడుపుతూ అనేకమంది ఇప్పటికే యువకులు మృత్యువాత పడుతు తమ కుటుంబాలలో విషాదాన్ని నిపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మైనరు పిల్లలు వాహనాలు నడపరాడదు, తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వద్దు అని ఆయన సూచించారు.అతివేగంతో యువత సైతం అనేకమంది మృత్యువాతప డుతు తమ తల్లిదండ్రులకు దూరమై బంగారు లాంటి భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని తల్లిదండ్రులను విషాదంలోకి నెట్టి వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.అతివేగంతో వాహనాలు నడిపి మైనర్ బాలురు ప్రాణాలు కోల్పోతున్నారని, మందు సేవించి వాహనాలు నడిపి ఎదుటి వారిని మీదకు వస్తుందన్న విషయాన్ని మరచిపోయి ఫ్యాషన్ పేరుతో టూ



వీలర్స్ బైకులు నడిపి ప్రమాదాల్లోకి సైతం నెట్టివేయబడుతున్నారన్నారు. యువత ఆవేశంగా,వేగంగా వాహనాలు నడుపుతూకుటుంబాలకు దూరమవుతున్నారని, హెల్మెట్ ధరించి,వేగం తగ్గించి, నిర్లక్ష్యాన్ని విడనాడి,ప్రాణాన్ని కాపాడుకోవాలని తమ కుటుంబాలతో సంతోషంగా జీవించాలని ఆయన పిలుపునిచ్చారు. కారులో ప్రయాణం చేసేటప్పుడు చీటీ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలని తెలియజేశారు. సెల్ ఫోన్ లో మాట్లాడుతూ మద్యం మత్తులో నిద్రమత్తులో వాహనాలు నడిపి ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పైన అవగాహన తెచ్చుకొని తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వాహనాలు నడుపుతూ ప్రమాదాల నివారణ కొరకు ప్రతి ఒక్కరు తమ వంతుగా కృషి చేయాలని ఆయన కోరారు.

## జేకేఓసి పని ప్రదేశాలను సందర్శించిన గుర్తింపు సంఘం నాయకులు

**ఇల్లందు టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–**

ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ గుర్తింపు సంఘం ప్రతినిధి బృందం శనివారం జేకేఓసి పనిప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే సారయ్య మాట్లాడుతూ జే కే ఓ సి ప్రారంభం దశ నుండి ఇప్పటి వరకు కూడా ఉత్పత్తిలో రక్షణలో సింగరేణి వ్యాప్తంగా అగ్రస్థానంలో ఉన్నదన్నారు. ఇటీవల ప్రైవేటు దుర్గా కంపెనీకి ఓబి టెండర్ ఇవ్వడం జరిగినదని, టెండర్ కాల పరిమితి ముగిసిన తర్వాత జెకె ఓసిని సింగరేణి కార్మికుల ద్వారా ఓబి బొగ్గు ఉత్పత్తిని నిర్వహిస్తున్నదని వారు అన్నారు.ఇల్లందులో 21 ఫీట్ మైన్ బంద్ అయిన తర్వాత కార్మికుల సంఖ్య తగ్గినదని జెకె ఓసిని జిఎం పిఓ మేనేజర్ అధికారులు కార్మికులు సమిష్టిగా ఛాలెంజ్ గా తీసుకొని ఇట్టి ఓబి బొగ్గుని పాత మిషనరీ అయిన మ్యాన్ పవర్ తక్కువగా ఉన్నప్పటికీ గత మూడు సంవత్సరాలుగా సింగరేణిలోనే అధిక శాతం ఉత్పత్తితోఎటువంటి యాక్సిడెంట్ లేకుండా జే కే ఓసిని నడపడం జరుగుతుందనివారు



అన్నారు. జెకె ఎక్స్టెన్షన్ రాకపోవడం వల్ల సుమారు 600 మంది కార్మికులను ఇల్లందు ఏరియాను కాపాడుకోవడం జరుగుతుందని ఎక్స్టెన్షన్ ఓసి వచ్చేంతవరకు ఎన్ని అవాంతరాలు వచ్చిన అధికారులు జేకేఓసి ని నడపాలని అధికారులు కార్మికులు సమిష్టి కృషి తోటి ఎన్నో అవార్డులు సాధించిన చరిత్ర ఓసి కి ఉన్నదని వారు కొనియాడారు.జే కే ఓ సి నీ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్,అధికారులు ఇల్లందు ఏరియా కార్మికుల సహకారంతో ఉన్న బొగ్గు నిలువలను తీసి ఇల్లందు జే కే ఓసి ఎక్స్టెన్షన్ వచ్చేవరకు యాజమాన్యం చొరవ తీసుకొని ఓసిని నడిపించాలని వారు కోరారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఉన్న ఏఐటీయూసీగా జే కే ఓ సి విస్తరణ వచ్చేవరకు కార్మికులకు అండగా ఉంటామని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి కార్మికులకు న్యాయం జరిగే వరకూ పోరాడుదాం అని వారు ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలోజేకేఓసి బ్లాస్టింగ్ ఇంచార్జి కీషన్ నాయక్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం,ఫిట్ కార్యదర్శి సంజీవచారి తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ రూల్స్‌కు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలి

**-షేక్ యాకుబ్ షావలి**

**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).**

లేబర్ కోడ్స్ రూల్స్ కు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షా వలి అన్నారు.ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా, (టి యు సి ఐ) ఇల్లందు ఏరియా కమిటీ అనుబంధ సంఘాల కమిటీల సమావేశం ఏరియా అధ్యక్షులు పాయం వెంకన్న అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ ఈనెల 16న టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ మహాసభ కొత్తగూడెం ఉర్దూగర్ ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని ఈ మహాసభ విజయవంతం కోసం ఇల్లెందులో అనుబంధ సంఘాల సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతన జీఓలను సవరణ చేయాల్సి ఉండగా సవరణ చేయకుండా



కార్మికుల జీతాలు పెరగకుండా చేయడం దుర్మార్గమని అన్నారు. 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చి పార్లమెంట్లో రూల్స్ రూపొందిస్తా ఉన్నారని దీనిని అడ్డుకోవాలని పార్లమెంటు సభ్యులను కోరారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు ఏరియా ఉపాధ్యక్షులు కోనూరు వీరన్న, బోళ్ల సీతారాములు,బొల్లి రవి, భారతి, హమాలీ యూనియన్ అధ్యక్షులు ఎలేందర్, మోటార్ సంపత్, చంద్రమౌళి,సందీప్, శామంత్ బాబు, బోయపొత్తుల వెంకన్న, కే. రాజేష్, సదా, ఉమా, భూలక్ష్మి, రాజమ్మ,రామ, స్వప్న,రఫీ,రెడ్డి, రాజు, రవి, జ్యోష్ణ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-ఐ.ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి.**



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్).**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కార్మికులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ లో జరుగు నిరసన సభకు కార్మికులు అధిక సంఖ్యలో కదిలి జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)జిల్లా అధ్యక్షులు కొక్కుసారంగపాణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.రాసుద్దిన్,రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో నిర్వహించిన ఐఎఫ్టియు ఇల్లందు ఏరియా జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు.కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం నెలకు రూ 26వేలు ఇవ్వాలని, అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ పక్కా గృహాలు,రేషన్ కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 20న హైదరాబాదులో జరుగు నిరసన సభకు సంఘటిత, అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఐ ఎఫ్ టి యు ఇల్లందు ఏరియా కమిటీ కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏరియా కమిటీ అధ్యక్షులు డి. మోహన్ రావు, నాయకులు కొప్పుల శ్రీనివాస్, తొగర సామెల్,రామిశెట్టి నరసింహారావు,ఆదేర్ల అంజయ్య,రామల్ల మోహన్ రావు,మోరే వెంకటేశ్వర్లు, సింగారపు శ్రీను,రాజు లోథ్,పి. రమేశ్,బాలు,పాలెపు రవి,రేసు కృష్ణ,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకున్న బిజెపి

**-కమలం పార్టీ ఘన విజయం పట్ల సంబరాలు**

**-దేశంలో బిజెపి నాయకత్వానికి తిరుగులేదు**


**-కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం సాధించడం పట్ల బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో కమలం పార్టీ సుదీర్ఘ కాలం అనంతరం ఢిల్లీ పిఠాన్ని కైవసం చేసుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దేశ అభివృద్ధి కొరకు తెచ్చిన సంస్కరణలను ఢిల్లీ ప్రజలు గ్రహించి బిజెపి కి పట్టంకట్టారని పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు ఢిల్లీ ప్రజల ఆధారణను పొందలేక పోయాయిన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతొ ప్రజలు తీవ్ర వ్యతిరేకతను మూటకట్టుకుందన్నారు. భవిష్యత్తులో తెలంగాణ ప్రజలు బిజెపి ని అధికారంలోకి తేవాలని చూస్తున్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరి రమేష్ అన్నారు. బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మాదినేని సతీష్, బిజెపి జిల్లా నాయకులు తెల్ల నరసింహారావు,నున్న రమేష్,బిజెపి మండల అధ్యక్షుడు సిరిపురపు ప్రసాద్, భూక్య రాజేష్, భూక్య శ్రీను, రమేష్, పూరేటి వెంకటేశ్వర్లు, సిరిపురపు పుల్లారావు, గోపాలరావు, సురేందర్, బిజెపి పార్టీ గెలుపు పట్ల మండల పార్టీ హర్ష వ్యక్తం చేసారు.

# న్యూట్రిషన్ హెర్బల్‌ను ప్రారంభించిన దిండిగాల రాజేందర్



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–
స్థానిక జగదాంబ సెంటర్లో నూతనంగా ఏర్పాటుచేసిన గీత న్యూట్రిషన్ హెర్బల్స్ బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు దిండి గల రాజేందర్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యూట్రిషన్ సెంటర్ ను నడుపుతున్న నోముల దుర్గ ప్రసాద్ గీత దంపతులను అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు మహమ్మద్ జాఫర్ హుస్సేన్, పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, బొమ్మెర రమేష్, బాబు కోనూరు శ్రీకాంత్ జిన్నారపు రాజేష్, లలిత్ కుమార్ పాసి, మునుగంటి శివ, నెమలి నిఖిల్, గ్రామీణ వైద్యుల సంక్షేమ జేఏసీ రాష్ట్ర నాయకులు మంతెన వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరానికి కోనేరుని ఆహ్వానించిన ఎం.కె.ఎం ఫౌండేషన్



కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)–
ఎం.కె.ఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన సికింద్రాబాద్ వారాసిగూడలో రక్తదాన శిబిర కార్య క్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) హాజ రుకావాలని శనివారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని వారి నివాసంలో ఎం.కె.ఎం ఫౌండేషన్ వారు కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎం.కె.ఎం ఫౌండేషన్ ఫౌండర్ పి.మురళి కృష్ణ,మొహమ్మద్ అజీమ్,ర్.శివ ప్రసాద్,జి.సాయి ఆస్కార్ యాదవ్,ఎం.శివ శంకర్,జి.హరవింద్ కుమార్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహా కుంభమేళాలో పాల్గొన్న చంద్రుగొండ మండల వాసులు



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–
ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ప్రయాగ రాజులో జరుగుతున్న మహా కుంభమేళాలో చంద్రుగొండ మండల వాసులు పాల్గొని పుణ్య స్థానాలు ఆచరించారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలతోపాటు చంద్రుగొండ మండల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని. పాడిపంటలు సమృద్ధిగా ఉండి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సత్తి నాగేశ్వరరావు, మండల నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కడియాల హుస్సేన్, బిఆర్ఎస్ మండల నాయకులు మారుతి సత్యనారాయణ, నడిపి కృష్ణయ్య, ఇనుముల నాగేశ్వరరావు, సత్తి ప్రసాద్, పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# ఎస్ఎఫ్ఐ భద్రాద్రి జిల్లా కమిటీ సభ్యులుగా పవన్ కుమార్ ఎన్నిక




జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులుగా పెరుమాళ్ళ పవన్ కుమార్ ఎన్నికైయ్యారు. ఈ నెల 5,6 తేదీల్లో పాల్వంచ పట్టణంలో జరిగినటువంటి ఎస్ఎఫ్ఐ 4వ భద్రాద్రి జిల్లా మహాసభలో మండలానికి చెందిన పరుమాళ్ళ పవన్ కుమార్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు పని చేస్తానన్నారు. విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్,ఫీజు రీయంబర్స్మెంట్ ను ప్రభుత్వం విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కారించాలని, విద్యార్థి సమస్యల పరిష్కారంలో తాను ముందుండి కర్తవ్యాన్ని నిరవర్తిస్తానన్నారు. తనపై నమ్మకంతో ఎన్నుకున్న ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# జనక్ ప్రసాద్ మీద ఆరోపణలను ఖండించిన ఐఎన్టియుసి

## –ఐఎన్టియుసి విమర్శించే అర్హత టీబీజీకేఎస్ లేదు,– ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–
కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ప్రాంగణం లో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి అత్యవసర సమావేశం శాఖ్రివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ పై టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి, ఆరోపణలు చేయడంపై కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు రాజి రాజిరెడ్డి ఆరోపణ లను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. జనక్ ప్రసాద్ కార్మిక పక్షపాతి ఉద్యోగుల పిల్లలకు కారుణ్య ఉద్యోగాలలో 35 సం: రాల నుండి 40 సం:రాలు పెంచడంలో వారు ముఖ్యమంత్రితో మాట్లాడి పెంచడం జరిగి ందని, కార్మికుల పక్షాన ఉండి వారు సింగరేణి సంస్థ సీ.ఎన్.ఎండి తో మాట్లాడి అనేక సమస్యలు పరిష్కారం చేసుకుం టూ ముందుకు సాగుతున్నారన్నారు. ఐ ఎన్ టి యుసి, జన ప్రసాద్ ఎదుగుదల ఓర్వలేక వారిపై టీబీజీకేఎస్ నాయకులు రాజిరెడ్డి నిందారోపణలు వేస్తున్నారన్నారు. నాయకులు జనక్ ప్రసాద్ మీద ఆరోపణలు చేయడం, విమర్శించే స్థాయి టీబీజీకేఎస్ స్వయం ప్రకటిత అధ్యక్షులకు అర్హత లేదని, ఈ సందర్భంగ ఐఎన్టియుసి నాయకులు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, గోపు కుమారస్వామి, ఎం.డి.సత్తార్ పాష,ఈ. మోహన్ రెడ్డి,కే.నటరాజ్, సిహెచ్ సాగర్, బ్రాంచ్ నాయకులు రాజేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఐమన్స్, కలవాల శ్రీనివాస్, వెంకటస్వామి, జల్లి కిరణ్, నాయకులు ఎస్డి.యాకు బుద్దీన్, కే.కుమార్, కె. నాగేశ్వరరావు, బి. గోపాల్, బాబుదిన్, చందులాల్, క్రాంతి కుమార్, దాసరి రవీందర్, నరేష్, లెనిన్ బాబు, నాగుల శంకర్, శ్రీకాంత్ శర్మ, రమాకాంత్, చిరంజీవి, కట్ల నరసింహారావు, ఖజా పాష, కోలుగూరు వెంకటస్వామి, డి. సమ్మయ్య, గట్టయ్య శ్రీనివాస్, జాన్సన్, నాగేశ్వరరావు, నరేష్, రాజశేఖర్, మహేశ్వర రావు, నాయకులు కార్యకర్తలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ఢిల్లీలో బిజెపి ఘనవిజయం...

## –లక్ష్మీదేవి పల్లి మండలంలో బిజెపి విజయోత్సవ సంబరాలు



లక్ష్మీదేవి పల్లి, సూర్య(మేజర్ న్యూస్)–
ఢిల్లీలో బీజేపీ ఘన విజయం సాధించడం పట్ల శనివారం లక్ష్మీదేవి పల్లి మండల పరిధిలోని నాయకులు పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. స్థానిక విశ్వరూప థియేటర్ సమీపంలో ఆ పార్టీ నాయకులు విజయోత్సవ సంబరాలు చేసుకు న్నారు. భారీగా బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ లక్ష్మీదేవి పల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ మాట్లాడుతూ దేశంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడం, ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వం పట్ల ప్రజలకున్న నమ్మకాన్ని మరో సారి తెలియజేస్తోందన్నారు. తెలంగాణలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటుతుందని, నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం ఎంతగానో అభివృద్ధి చెందుతుందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా ఇదే సీన్ రిపీట్ అవుతుందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టి, బిజెపి పార్టీ విజయకేతనం ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు జల్లారపు శ్రీనివాసరావు. బాడిషా శివాజీ. గోవిందా చారి, రావుల రాము, బొల్లం నవీన్, రమేష్, లక్ష్మీనారాయణ, వెంకన్న, స్వరూప. అక్షయ. శ్రీకాంత్. పాల్గొన్నారు.

# ఆటలు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయి

## –పరశురామ్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ
## – ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం సతీమణి లక్ష్మి





ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–
యువతకు ఆటలు స్నేహ సంబంధాలను పెంపొందించడమే కాకుండా మానసిక కులాసాన్ని కలిగిసాయని ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య సతీమణి కోరం లక్ష్మి పేర్కొన్నారు. స్థానిక జెకె కాలనీ సి ఈ ఆర్ క్లబ్ ప్రక్కనగల స్టేడియంలో పరశురామ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ ఆమె శనివారం నాడు ప్రారంభించారు. అంకుఠిత దీక్ష ,పట్టుదలతో ఏదైనా సాధించవచ్చునని, యువత ఇప్పటి నుండే లక్ష సాధన కోసం కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నీ లో పాల్గొన్న క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పోటీల నిర్వాహకులు కోరం లక్ష్మి మీ శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ ఎదలపల్లి అనసూయ, మాజీ సర్పంచ్ పాయం స్వాతి, కాంగ్రెస్ జిల్లా పార్టీ నాయకురాలు మడుగు వెంకటలక్ష్మి, నాయకులు మడుగు సాంబమూర్తి, బోల్ల సూర్యం, పెద్దినేని హరినాథ్ బాబు, టోర్నమెంట్ నిర్వాహకులు బొల్లి రాజు, శేఖర్, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లి సంత వద్ద రద్దీ.. నిలిచినా రాకపోకలు..





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–
టేకులపల్లి మండల కేంద్రంలో ప్రతీ శనివారం నిర్వహించే పశువుల సంత ఈ శనివారం విపరీతమైన రద్దీగా మారింది. సంత స్థలం కోదండ రామాలయం పక్కన ఉన్న నిర్వాహకులు సరైన ఏర్పాట్లు చేయక పోవడంతో వ్యాపారాలు ఇల్లందు,కొత్తగూడెం ప్రధాన రహదారికి ఆనుకొని దుకాణాలు పెట్టడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. ఈ వారం సంతలో సరుకులు కొనుక్కునేందుకు పెద్ద సంఖ్యలో రావడంతో రహదారిలో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. సంత నిర్వాహకులు రహదారికి దూరంగా దుకాణాలను ఏర్పాటు చేస్తే ఇబ్బందులు ఉండవని తెలిసిన ఆలా చేయక పోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి వాహనాలు బారులు తీరి నిలిచి పోయాయి. వాహనాల రద్దీతో ఏదైనా ప్రమాదం జరిగితే కారకులు ఎవరు అవుతారన్న ప్రశ్న మొదలైంది. శనివారం సంతపై పోలీసులు కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఢిల్లీలో బిజెపి విజయం పట్ల -వైరాలో బాణాసంచా కాల్చి నాయకులసంబరాలు



వైరాసూర్యమేజర్ న్యూస్ః

వైరా నియోజకవర్గ కేంద్రంలో ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి పార్టీ ఘన విజయం సాధించడం పట్ల బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని చూసి ఢిల్లీలో బిజెపి పార్టీకి అధికారం అప్పగించారని అన్నారు పలు కుంభకోణాల్లో అవినీతికి పాల్పడ్డ మాజీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ కు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు విజయోత్సవ సంబరాలు సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వైరా పట్టణ అధ్యక్షులు అనుబోతు వెంకటకృష్ణ గోపాలకృష్ణ సంపసాల వర దరాజు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పంచాయతీలకు 300 కేంద్రాలు...

### -ఎంపీటీసీ లకు 94 పోలింగ్ కేంద్రాలు గుర్తింపు




నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

స్థానిక సంస్థల ఎన్నికల లకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య తెలిపారు. మండలం లోని ఓటర్ల జాబితా ప్రక్రియ పనులను మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తామంతా సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు.18 ఎంపీటీసీలకు గాను 94 పోలింగ్ కేంద్రాలను,32 గ్రామ పంచాయతీలకు 300 పోలింగ్ కేంద్రాలను ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.ఎంపీటీసీలకు మండల కేంద్రంలోని ఐదు ప్రభుత్వ కార్యాలయాలలో నామినేషన్ల కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. అదే విధంగా పంచాయతీ పాలక వర్గాలకు నామినేషన్ల కు సంబంధించి 10 నామినేషన్ల కేంద్రాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. మండలం లోని ఎంపీటీసీ, సర్పంచ్లకు సంబందించిన రిటర్నింగ్ అధికారులు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. మండలంలో ఎన్నికలకు సంబంధించిన పనులను పూర్తి చేసి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.

## వేసవిలో తాగు నీటి ఎద్దడి రాకుండ చర్యలు...




కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....

ఈవేసవి సీజన్లో ప్రతి గ్రామంలో తాగు నీటి ఎద్దడిరా కుండా చర్యలు తీసుకుంటా మని మిషన్ భగీరథ ఈఈ పుష్పలత అన్నారు.శనివారం మండలంలో నేలపట్ల,నాయ కన్ గూడెం,కూసుమంచి గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం నీళ్ళు ప్రతి ఇంటికి వస్తున్నాయా లేదా అని ఇంటింటికి తిరిగి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని,నీరు రాకపోతే ప్రత్యామ్నా ఏర్పాట్లు చేస్తామన్నారు.ఆయా గ్రామాలలో మరమ్మత్తులకు గురైన బోర్లను రిపేరు చేయించి నిరంతరం తాగునీరు వచ్చే విధంగా చూస్తామన్నారు.ఈకార్యక్రమంలో ఏఈ రంజిత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## తాగుబోతు వీరంగం

### -విద్యార్థినుల తల్లిదండ్రులపై దాడి, -పోలీసుల రాకతో పరార్ -భయభ్రాంతులకు గురైన చిన్నారులు, -పత్తాలేని ప్రిన్సిపాల్







కల్లూరు ఫిబ్రవరి08(సూర్య న్యూస్):

శనివారం సెకండ్ సాటర్డే కావడంతో కల్లూరు గురుకుల పాఠశాలలో ఉన్న విద్యార్థినిల తల్లిదండ్రులు తమ చిన్నారులను చూడటానికి హాస్టల్ కి వచ్చారు. ఈ క్రమంలోనే నారాయణపురం గ్రామానికి చెందిన పూరేటి నాగరాజు తమ పాప హాస్టల్లో ఉందంటూ ఫుల్లుగా మద్యం సేవించి హాస్టల్ దగ్గరికి వచ్చాడు. తన పాపకు తన భార్య అన్నం తినిపిస్తూ ఉండగా చూసిన నాగరాజు భార్యన ం పెద్దపెద్దగా నానా దుర్భాషలాడుతూ గొడవ పడడంతో తన చిన్న కుమారుడు తల్లిని కొట్టవద్దని అడ్డుగా రావడంతో కోపోద్రిక్తుడైన నాగ రాజు తన కొడుకుని నువ్వు నాకు పుట్టలేదంటూ బూతులు తిడుతూ పెద్దపెద్ద అరుపులతో అక్కడ ఉన్న పిల్లలందరినీ భయభ్రాంతులకు గురి చేయడం వలన కొందరి చిన్నారుల తల్లిదండ్రులు ఇది పిల్లలు ఉండే స్థలం కదా అలాంటి దుర్భాషలు ఇక్కడ మాట్లాడవద్దు పిల్లలు భయపడుతున్నారు, దయచేసి అరుపులు దుర్భాషలు ఆపండి అని చెప్పడంతో మీరెవరు నా కొడకల్లారా అంటూ వారించబోయిన విద్యార్థుల తల్లిదండ్రులపై దాడి చేసి వారి బట్టలు చింపి నానా బూతులు తిట్టి వారి కళ్ళజోళ్ళు పగలగొట్టి పెద్దవారిని సైతం భయభ్రాంతులకు గురి చేయడంతో ఆ గొడవ చూసిన కొందరు తల్లిదండ్రులు పోలీస్ వారికి సమాచారం అందించడంతో కానిస్టేబుల్ ఆ ప్రదేశానికి చేరుకున్నారు వారిని చూసిన నాగరాజు తనకు తోడుగా వచ్చిన మరి ఇద్దరు తాగుబోతులతో కలిసి పరారయ్యాడు. ఒక్కసారిగా జరిగిన ఈ హఠాత్పరిణామంతో పిల్లలందరూ భయభ్రాంతులకు గురై ఏడుస్తూ తమ తల్లిదండ్రులను హత్తుకొని మమ్ములను కూడా ఇంటికి తీసుకెళ్లండి మారం చేశారు. ఈ విషయాన్ని గురుకులాల ప్రిన్సిపాల్ కి తెలియజేయాలని తల్లిదండ్రులు ప్రయత్నించినప్పటికీ వారు జూన్ మీటింగ్ లో ఉన్నారని ఈతతంగాన్ని ఏమాత్రం పట్టించుకోలేదు. దీనితో ఇక ముందైనా తాగుబోతులు ఎవరు ఇలాంటి పరిస్థితులు సృష్టించకుండా పోలీసు వారు తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థినుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## శ్రీ రాజ సాయి మందిరం వారిచే ఉచిత వైద్య శిబిరం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

పెనుపల్లి మండలం వియ్యం బంజర గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వైద్యస్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శ్రీ రాజ సాయి మందిరం వారి ఆధ్వర్యంలో ఖమ్మం మమతా మెడికల్ కాలేజ్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ వారిచే హాస్పిటల్ డాక్టర్స్ కిరణ్ సాయి, వి జాహ్నవి రెడ్డి, కే కిరణ్మయి జనరల్ మెడిసిన్ ఎండీ డాక్టర్ సిహెచ్ చందన, వి విశ్వజ, మేదరమెట్ల శృతి సాధారణ శస్త్ర చికిత్స ఎం ఎస్ డాక్టర్ కొండా శ్రీనిధి, ఉద్దురోజు దీపిక, వై.మానస కంటి వైద్యులు, పి ఆర్ ఓ పి నాగేశ్వరరావుల చే ఉచితవైద్య శిబిరము రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందించారు. సుమారు 200 మంది పేషెంట్లకూ పరీక్షలు చేయగా 45 మంది కంటి శాస్త్ర చికిత్స, 11 మంది జనరల్ సర్జరీ, ఇద్దరు గుండె ఎంజాక్రమ్ గురించి, పక్షవాతం సంబంధించిన పేషెంట్లు నలుగురు ఖమ్మం మమతా హాస్పిటల్కు తరలించుటకు ఏర్పాటు చేశారు. సుమారు 1,20,000 విలువ కలిగిన మందులు, ఐ డ్రాప్స్, టానిక్కు, ఉచితముగా బాధితులకు అందించారు. ఈవైద్య శిబిరంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు రాజ సాయి మందిరం చైర్మన్ జన్నారెడ్డి విజయ నరసింహారెడ్డి, శ్యామల, జ్యోతి, మనోజ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పద మృతి చెందిన ఆటో డ్రైవర్ భిక్షం..

### -సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఏ సి పీ



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

మండలపరిధిలోని గోపవరం సమీపంలోగల హైవే రోడ్ద్ వద్ద అనుమాస్పదం గా ఆటో డ్రైవర్ చాట్ల.భిక్షం(45)మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. పొద్దున్నే పొలంలో నీళ్ళు పెట్టేందుకు వెళ్ళే స్థానిక రైతులు గమనించి పలకరించిన స్పందించక పోవటంతో పోలీసులకు సమాచారం అందించారు.వైరా ఏసిపి రేహమన్,సి ఐ సాగర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.చింతకాని మండలం నాగిలిగొండ గ్రామానికి చెందిన చాట్ల.భిక్షం గా గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న కుటుంబ సభ్యులు పోలీసు లకు వివరించారు.వృత్తి రీత్యా ఆటో నడుపుకుతూ జీవన సాగించే వాడని గ్రామం నుండి కొణిజర్ల మండల కేంద్రానికి ప్యాసింజర్ ఆటో సర్వీస్ చేసే వాడని శనివారం పొద్దుపోయేవరకు రాలేదని తన పెద్దకుమారుడు శ్రీరామ్ పోలీసులకు వివరించాడు.భిక్షం వంటి పై గాయాలు,తల వెనుకభాగంలో గాయం వున్నట్లు తన తండ్రిని చంపి వుంటారని అనుమానం వ్యక్తం చేశారు.కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.మృతునికి భార్య ఇద్దరు కుమారులు.

## దేవాలయ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రులు







సూర్య ప్రతినిధి ఖమ్మం

స్థానిక వీడివోస్ కాలనీ నందు గల శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవాలయషష్టమ వార్షిక బ్రహ్మోత్సవములు శనివారం ఘనంగా జరిగాయి.దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లు వేర్వేరుగా దేవాలయాన్ని సందర్శించి పూజలు జరిపారు. మంత్రులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రతి సంవత్సరం సీతారామచంద్ర దేవాలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తూ వీడివోస్ కాలనీ, బ్యాంక్ కాలనీ ప్రజల ఆదరాభిమానాలు పొందినందుకు దేవాలయ కమిటీని మంత్రులు అభినందించారు. నిత్య హెూమం నిత్యార్చన తదనంతరం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తిరు కళ్యాణ మహెూత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు . ఈ మహెూత్సవానికి వీడిఓస్ కాలనీ, బ్యాంక్ కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కళ్యాణ మహెూత్సవం తదనంతరం అన్న ప్రసాద వితరణ జరిగింది .ఈ కార్యక్రమానికి టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ,స్థానిక కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల ,కాంగ్రెస్ పార్టీ నాయకులు మిక్కిలినేని నరేంద్ర దేవాలయ కమిటీ సభ్యులు టిఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, ఏపూరి మధుసూదన్ రావు ,చెరుకూరి రమేష్ బాబు ,కామ్రేడ్ వెంకటేశ్వరావు, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థ మెరుగు పడటానికి కృషి చేస్తా

## -టీచర్స్ ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమంలో
## -ఎమ్మెల్సీ అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ దయనీయమైన పరిస్థితిలో ఉందని, ఎడ్యుకేషన్ వ్యవస్థ ను మెరుగుపరచడానికి ఉపాధ్యాయుల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తానని, వరంగల్ ఖమ్మం నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్ అన్నారు.అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మంజిల్లా కార్యాలయం లోజిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ అధ్యక్షతన శనివారంజరిగిన విలేకరుల సమావేశంలో సంగం రెడ్డి సుందర్ రాజు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆచార్యులు పరిస్థితి బతకలేక బడిపంతులు అన్న చందంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థ మంచిగుంటేనే దేశం బాగుపడుతుందన్నారు , దేశానికి ముగ్గురు ముఖ్యమని అన్నం పెట్టే రైతన్న,దేశ సరిహద్దు లలో సైనికుడు, మానవ వనరులు తయారుచేసే ఉపాధ్యాయులు ముఖ్యం అన్నారు . ప్రభుత్వ, ప్రైవేటు టీచర్ల సమస్యలు, వ్యవస్థ తెలిసిన వ్యక్తిగా వారి సమస్యల పరిష్కారానికి చట్టసభల్లో పరిష్కరించేందుకు తాను టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని చెప్పారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రివర్యులు సంగం రెడ్డి సత్యనారాయణ కుమారుడైన సుందర్ రాజు యాదవ్ సామాజిక సేవా కార్యక్రమాలలో చాలా ముందు ఉంటారని, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుందర్ రాజ్ యాదవ్ ను గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎనిక వెంకటేశ్వరరావు, దుభాకుల వెంకటేశ్వర్లు చేతుల నాగేశ్వరరావు, మొరి మేకల కోటయ్య, పొదిలి సతీష్, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, బండార్ ప్రభాకర్, మల్లేష్, సత్తి వెంకన్న, లింగరాజు,తుప్పటి రవికుమార్, జూపూడి నాగార్జున, చంద్రకాని రమణ పాల్గొన్నారు

# ఢిల్లీలో బిజెపి విజయం పట్ల సంబరాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
ఢిల్లీ పీఠాన్ని బిజెపి కైవసం చేసు కుంది. ఢిల్లీ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో బిజెపి పార్టీ అఖండ విజయం సాధించడంతో పెను బల్లి మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ మండల బిజెపి అధ్యక్షుడు బొర్ర నరసింహారావు ఆధ్వర్యంలో వి.యం. బంజర రింగ్ సెంటర్లో టపాసులు కాల్చి, స్వీట్లు పంచి విజయోత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి పదిగల మధు సుధన్, ఎస్సి మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్, కొనకాల వెంకటస్వామి, నాయుడు గోవర్ధన్, గాయం నాగరాజు, సత్యనారాయణ, కోటా శ్రీమంతుడు, పాలెపు సతీష్, కేతేపల్లి భాను,వదినేపల్లి నవీన్, పెరుగు రవి, నాగుబండి వేంకటేశ్వర రావు, గోదా శ్రీను కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి ఎద్దడి తలేత్తకుండ చర్యలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
పెనుబల్లి మండలంలో త్రాగునీటి నిర్వహణ పై సంబంధిత శాఖ అధికారు లతో రక్షిత మంచినీటి శాఖ డిఇ జయలక్ష్మి పరిశీలించారు. గ్రామాల్లో వేసవికాలంలో మంచినీటి ఎద్దడి తల ఎత్తకుండా మిషన్ భగీరథ నీటిసరఫరాతో పాటు స్థానికంగా ఉన్న బోర్లు నిర్వహణపై నీటి సరఫరా సజావుగాసాగేందుకు చర్యల్లో భాగంగా ఆమె సమీక్షించారు. గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను పరిశు భ్రంగా ఉంచి, మంచినీటి సరఫరా చేసే పైపులలీకేజీలు అరికట్టాలని, త్రాగునీరుకలుషితం కాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. త్రాగునీటి సమస్యలపై ప్రజల ఇబ్బంది పడకుండా పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# వైరా మసీదు నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం

## -అధ్యక్షునిగా షేక్ రసూల్






**వైరాసూర్యమేజర్ న్యూస్::**
వైరా మున్సిపాలిటీ పరిధి నాలుగో వార్డ్ లో గల హజరత్ అలీ ఇబ్నెతాలీబ్ మస్జిద్( మర్కస్) కమిటిఎన్నిక ఏకగ్రీవంగా" శుక్రవారం మత పెద్దల సమక్షంలో వైరా మసీదులో ఎన్నుకోవడం జరిగినది. కమిటీ అధ్యక్షునిగా షేక్ రసూల్ సాహెబ్,ఉపాధ్యక్షుడిగా షేక్ మీరా, (కొండా) సెక్రటరీ షేక్ గౌస్, ట్రెజరరీ షేక్ అబ్దుల్ రెహమాన్, గౌరవ సలహాదారులుగా షేక్ సొందు సాహెబ్, షేక్ వలిజాన్,(రిటైర్డ్ హెచ్యం)సమాచార శాఖ సయ్యద్ ఆతావుల్లా,మరో 8 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం కమిటీ అధ్యక్షులు షేక్ రసూల్ మాట్లాడుతూనాపై ఎంతో నమ్మకంగానన్ను ఎన్నుకున్నంద "కు"కృతజ్ఞతలుతెలిపి మీ యొక్క నమ్మకాన్ని వమ్ము చేయనని వైరా "షాది ఖానా"నిర్మాణము" అర్ధాంత రముగానిలిచినది. అది త్వరితగతిన పూర్తి చేయుటకు,వైరాలో "ఈద్గా" స్థలము లేనందున వైరా ఎమ్మెల్యేమాళోత్ రాందాస్ నాయక్ సహకారంతో సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని మసీదు లోపల "పలు" అభివృద్ధి పనులు చేవలసివుంది. అవికమిటీ సహకారంతో పూర్తి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ముస్లిం మత పెద్దలు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ అధ్యక్షులు,షేక్ సొందు సాహెబ్, వైరాకాంగ్రెస్ పార్టీ నాయకులు సయ్యద్ అన్వర్. మసీదుకమిటి మాజీ అధ్యక్షులు షేక్ మీరా, షేక్ కౌసర్,షేక్ రంజాన్,సయ్యద్ అహమద్,షేక్ యాదుల్ ,తదితర ముస్లిం సోదరులు కమిటీ ఎన్నిక లో పాల్గొన్నారు.

# సైనిక నీకు సెల్యూట్...

## -ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్ చేత శ్రీనివాస్ విగ్రహం ఆవిష్కరణ





**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
మండలంలోని అన్నవరం గ్రామంలో ఏర్పాటుచేసిన ఆర్మీ జవాన్ చెల్లా.శ్రీనివాస్ విగ్రహాన్ని ఆదివారం వైరా ఏం ఎల్ ఏ మాలోతు.రాందాస్ నాయక్ చేతుల మీదగా ఆవిష్కరించనున్నారు.ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఎక్కడికి వచ్చాం అనే పాటకు అర్థంగానే శ్రీనివాస్ జీవితం.చెల్లా.సీతమ్మ,వేంకటేశ్వర్లు దంపతులకు 3గురు కుమారులు వీరిలో చిన్నకుమారుడు శ్రీనివాస్ ఇంటర్ పూర్తి చేశాడు.కుటుంబానికి ఆసరా కావాలనుకున్న తను 2013 ఆర్మీ నిర్వహించిన పోటీలో నెగ్గి ఉద్యోగం సంపాదించి జమ్మూకాశ్మీర్ ప్రాంతంలో ఉద్యోగం నిర్వహించాడు.తన స్వస్థలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులు.అన్నవరం గ్రామంలో వున్న అమ్మమ్మ తాతయ్య తమ్మిశెట్టి వీరమ్మ,అచ్చయ వద్దే ఎక్కువగా వుండేవాడు.ఈ నేపథ్యంలో గత ఏడాది క్రితం వరంగల్ జిల్లా బీసకొండ మండలంలో గల బంధువుల ఇంటికి వెళ్ళే క్రమంలో రోడ్ ప్రమాదానికి గురై మృతి చెందిన విషయం విదితమే.ఆయన కోరిక మేరకు జ్ఞాపకాలు గుర్తుగా శ్రీనివాస్ జ్ఞాపకార్థం గా సెల్యూట్ జావాన్ అంటూ దేశ రక్షణలో వుండాల్సిన వాడు కనిపించకుండా పోయావా సెల్యూట్,సెల్యూట్ శ్రీనివాస్ తన కళ్ళముందు ఉండేవిధంగా అమ్మమ్మ తాతయ్య, కుటుంబ సభ్యులు సహకారంతో అన్నవరం గ్రామంలో విగ్రహాన్ని ఏర్పాటు చేసారు.నేడు విగ్ర ఆవిష్కరణ కార్యక్రమానికి వైరా ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్ తో పాటు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు,ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు హాజరైతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.

# రాష్ట్రమంత్రికి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
కూసుమంచి మండలం జీళ్లచెరువు లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం లో జరిగే బ్రహ్మోత్సవాల అహ్వాన పత్రిక ను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి శనివారం అందించారు.క్యాంపు కార్యాలయం లో నేలకొండపల్లి మండలం లోని కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన చెరువు సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు చెరువు స్వర్ణ,కుమారుడు, కోడలు సందీప్ రావు, సాయి నిశ్చల లు నిర్వహించే అన్నదాన కార్యక్రమం స్వామి వారికి వస్త్రాల సమర్పణ,దీక్షా వస్త్రములు అందించనున్న సందర్భంగా మంత్రి ని కార్యక్రమం కు హాజరు కావాలని కోరారు.ఈ నెల 8 నుంచి 13 వరకు ఉత్సవాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు,కాంగ్రెస్ నాయకులు నెల్లూరి భద్రయ్య,కుక్కల హనుమంతరావు, కొండబాల రాంబాబు, రాయపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువుకు రూ.5.30 కోట్ల నిధులు మంజూరు చేసిన మంత్రి..

## -సన్మానించి,ధన్యవాదాలు తెలిపిన జీళ్ళచెరువు కాంగ్రెస్ నాయకులు.

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**



మాపై ప్రేమతో, అభిమానంతో ప్రజల సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో అడగ్గానే కాదనకుండా ఒక్క జీళ్ళచెరువు గ్రామానికి రూ.5.30 కోట్ల నిధులను మంజూరు చేసిన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మేమంతా రుణపడి ఉంటామని జీళ్ళచెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. గడిచిన పదేళ్ళ లో భక్తులు పడుతున్న ఇబ్బందులను చెప్పగానే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిన్న తిరుపతిగా పేరుగాంచిన దేవాలయం అభివృద్ధి కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేశారని, మీ రుణం మర్చి పోలేనిదని తెలిపారు. ఈమేరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీని-వాసరెడ్డిని కూసుమంచి మండలం, జీళ్ళచెరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంద్ర అంజయ్య, ఇంటూరి పుల్లయ్య, కొండా శ్రీనివాస్ రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ గౌడ్, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్ మంత్రిని కలిశారు. చిన్న తిరుపతిగా పేరుగాంచిన కూసుమంచి మండలం జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి సహాకరించి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఘనంగా సన్మానించారు. తమరికి రుణపడి ఉంటామని, మా గ్రామం పై మరింత తమరి ఆశీస్సులు ఉండాలని, ఈ ఐదేళ్ళలో మా ఊరి రూపు రేఖలు మారిపోతాయనే నమ్మకం మాకు ఉందని అన్నారు. జీళ్ళచెరువు- మునిగేపల్లి వరకు బీటీ రోడ్డును మంజూరు చేయాలని మంత్రిని కోరారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు కావాల్సిన సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని, సీసీ రోడ్లు, బీటీ రోడ్లు మంజూరు చేస్తానని హామినిచ్చారు. మీరు రాసిచ్చిన సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని, రాబోయే స్థానిక ఎన్నికల్లో మంచి మెజారిటీతో గెలిచి రావాలని సూచించారు. దీంతో కచ్చితంగా గెలుస్తామని హామినిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంకు వెళ్ళేందుకు రోడ్డు లేక గత పదేళ్ళ నుంచి ప్రజలు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి చేశామని తెలిపారు. ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి గుట్టమీదకు రెండు వరుసల రోడ్డు, డ్రైనేజీ, గుట్టపైన సుమారు 100 మీటర్ల మేర ప్లాట్ ఫామ్, కళ్యాణ మండపం పరం నిర్మాణానికి రూ.2కోట్లకు పైగా నిధులను మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే దేవునితండా నుంచి కేశ్వాపురం, జీళ్ళచెరువు, గోపాలరావుపేట మీదుగా తల్లంపాడు వరకు, జీళ్ళచెరువు నుంచి మునిగేపల్లి వరకు బీటీ రోడ్డు కావాలని గత జీళ్ళచెరువు మీటింగ్ లో మంత్రికి వినతి చేశామన్నారు. దీంతో స్పందించి మొదటిగా దేవునితండా నుంచి తల్లంపాడు వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం రూ.3.15కోట్ల నిధులను మంజూరు చేశారని తెలిపారు. ఎన్నో ఏళ్ళ నుంచి ఎదురు చూస్తున్న మేము, మా ఊరి ప్రజల కోసం రూ.5.30కోట్ల నిధులను ఒకే సారి విడుదల చేసి, ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి గ్రామస్థుల తరుపున, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాలక సభ్యుల తరుపునా కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఒక్క జీళ్ళచెరువు గ్రామ పంచాయతీ అభివృద్ధి కోసం సుమారు 7కోట్ల నిధులను విడుదల చేశారని తెలిపారు. మూడు నెలల వ్యవధిలో లోనే సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.65లక్షలు, మరో మూడు నెలల్లోనే సీసీ రోడ్లు, డ్రైనేజీలు, స్కూల్ భవనం కోసం రూ.75లక్షలను మంజూరు చేయగా, ఇప్పుడు బీటీ రోడ్ల నిర్మాణానికి రూ. 5.30కోట్ల నిధులను మంజూరు చేశారని తెలిపారు. జీళ్ళచెరువు ప్రజలందరు గ్రామాన్ని అభివృద్ధి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వానికి మద్దతు తెలపాలని కోరారు.

# వైరా ఆర్టీసీ బస్టాండ్ రెండు గేట్లు మూసివేత పై అఖిలపక్షాల నిరసన

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వెనక ఉన్న రెండు ప్రధాన గేట్ల మూసివేతను నిరసిస్తూ అఖిలపక్షం ఆధ్వర్యంలో రాజకీయ పార్టీల నాయకులు ప్రయాణికులు నిరసన చేపట్టారు ఈ సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు గేట్లు మూసి వేతను ఎత్తివేయాలని ఆర్టీసీ బస్సు స్టేషన్ మేనేజర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం చేపట్టిన నాటి నుంచి బస్టాండ్కు నాలుగువైపులా రహదారు లు ఉన్నాయని అలాంటి రహదారి గేట్లను మూసి వేయడం వలన మదిర రోడ్లో రింగ్ రోడ్డు సెంటర్లో ట్రాఫిక్ రద్ధి పెరిగి రోడ్డు ప్రమా దాలు జరిగే అవకాశం ఉందని వెంటనే మోసివేసిన గేట్లను తొలగించాలని కోరారు నిత్యం వైరా బస్టాండ్ రద్దీతో కూడుకున్నదని




దీనివల్ల ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు గురవుతున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని మూసివేసిన గేట్లను తొలగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన బీటెక్ విద్యార్థి మృతి

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

మండల పాడు గ్రామంలో విషాదం నెలకొంది. లంకపల్లి వద్ద శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదం తీవ్రంగా గాయపడిన బీటెక్ విద్యార్థి రావిలాల పవన్ సాయి ఖమ్మం ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మండల పాడు గ్రామానికి చెందిన పవన్ సాయి సోదరిని స్కూల్ బస్సు ఎక్కించేందుకు బైక్ పై తన సోదరిని తీసుకొని వెళ్ళాడు. మండల పాడు శివారులో తన సోదరిని బస్సు ఎక్కించి తన కాలేజీ బస్సు కూడా రావడంతో లంకపల్లి లో బైక్ని పార్క్ చేసి బస్సు ఎక్కి గంగారంలోని ఇంజనీరింగ్ కాలేజీకి వెళ్లాలని



అనుకున్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో లంకపల్లి వెళుతుండగా లంకపల్లి గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న డీసీఎం వ్యాను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. మృతుడు గంగారంలోని శ్రీ సాయి స్ఫూర్తి ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీలో బీటెక్ ఈసీఈ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఎంతో భవిష్యత్తు కలిగిన కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. మృతుడి తండ్రి ఫిర్యాదుతో వియ్యం బంజర్ పోలీసులు విచారణ చేపట్టారు.

# జాతి ఔన్నత్యాన్ని పెంపొందించాలి .. తుమ్మల

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



సమాజాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ కమ్మ జాతి ఔన్నత్యాన్ని పెంపొందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన కమ్మ మహాజన సంఘం కమిటీ సభ్యులు ఆయనను శనివారం కలిశారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో కమ్మ సంఘం సభ్యులు కీలకంగా ఉండాలని, ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగకుండా సంఘ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఐక్యంగా ఉంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. నూతనంగా ఏర్పడిన కమిటీ భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా ఉండాలని సూచించారు. సేవా కార్యక్రమంల ద్వారా దేశంలోనే సంఘానికి మంచి పేరు తేవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, సంఘ అధ్యక్షులు కొల్లు రఘు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి చావా రాము, వైస్ ప్రెసిడెంట్ కర్ణాటి రమాదేవి, జాయింట్ సెక్రెటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మల, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, పోతినేని భూమేశ్వర్, తుమ్మలపల్లి నాగేశ్వరావు సంఘ నాయకులు పునుకొల్లు రాంబ్రహ్మం, రావూరి సైదుబాబు, రాంబాబు, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో గ్రామ కార్యదర్శి జినుగు సీతారాములు మృతి (53)

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 8 :**



పట్టణంలో గల విద్యానగర్ కాలనీకి చెందిన జినుగు సీతారాములు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తన నివాస గృహం లో తుది శ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు ఇతనికి భార్య స్వర్ణ ఒక కూతురు ఉన్నట్లు వారు తెలిపారు ఇతను గతంలో కల్లూరు మండలంలో పలు గ్రామాల్లో గ్రామ కార్యదర్శి గా విధులు నిర్వర్తించారు ప్రస్తుతం సత్తుపల్లి మండలం బేతుపల్లి గంగారం లో గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు .

# ఎన్ ఎం ఎం ఎస్ స్కాలర్షిప్‌కు ఎంపికైన వేద వర్షిత

**వైరాసూర్యమేజర్ న్యూస్ః-**




వైరామున్సిపాలిటి లోని"ఆరవ"వార్డుకు చెందిన చిదిరాల వేద వర్షిత ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్)స్కాలర్షిప్ కు ఎంపికైంది. వేలాది మంది రాసిన ఈ పరీక్షకు కు వైరా నుండి తను ఎంపికైనది.వేద వర్షిత వైరాలోని జడ్పీపి హెచ్ఎస్ బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నది. వేద వర్షిత సాధించిన ఈ విజయానికి జడ్పీపీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం వెంకట మల్లేశ్వరి మరియు ఉపాధ్యాయులు గాయత్రి ,సరళ రమాదేవి, నాగమణి ,సుశీల, రాణి , రామలక్ష్మి. బాదంశెట్టివాసు తదితరులుఅభినందనలు తెలియజేశారు.

# ఢిల్లీ అయినా గల్లీ అయినా జనమంతా బీజేపీతోనే..

**–అఖండ విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు**
**– ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు రిపీట్ కావడం ఖాయం**
**– బిజేపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్**



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)–**
అవినీతి, అక్రమాల పరిపాలనకు చరమగీతం పాడి అభివృద్ధికి కేరాఫ్‌గా నిలిచే బిజేపి పార్టీకి ఓటేసి అఖండ విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు బిజేపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్ కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ అయినా గల్లీ అయినా జనమంతా బీజేపీతోనే ఉన్నారని, తెలంగాణలో త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలు రిపీట్ కావడం ఖాయమని తెలిపారు. ఢిల్లీ ఎన్నికల్లో బిజేపి విజయం సాధించడం పట్ల శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కె.వి రంగా కిరణ్ మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీని చీపురుతో ఛీ కొట్టారని, కాంగ్రెస్ పార్టీ చేతిని చిదిమేశారని, ఎర్రకోట గడ్డపై కమలాన్ని వికసింపజేశారని తెలిపారు. ఢిల్లీ అయినా గల్లీ అయినా బీజేపీతోనే జనమంతా ఉన్నారని, ప్రధాని నరేంద్ర మోదీతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి అమూల్యమైన ఓటు ద్వారా చాటిచెప్పిన ఢిల్లీ ప్రజలకు కృతజతలు తెలియ జేసారు. అక్రమ దందాలతో, లిక్కర్ స్కాంలతో జైలుకు పోయిన నాయకులు మాకొద్దని, నీతివంతమైన నరేంద్ర మోడీ పాలన ఢిల్లీలోనూ రావాలని ప్రజలు ఆకాంక్షించారని తెలిపారు. వార్ వన్ సైడ్ అన్నట్లుగా ఢిల్లీ ప్రజలు బీజేపీకే పట్టం కట్టారన్నారు. త్వరలోనే తెలంగాణలోని ఎమ్మెల్సీ సీట్లు కూడా బీజేపీ పరమే కాబోతున్నాయ్ అన్నారు. తెలంగా ణలోని మేధావులు, పట్టభద్రులు, ఉపాధ్యాయులంతా ఆలోచించుకుని బీజేపీకి ఓటేయాలని బిజేపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి రంగాకిరణ్ కోరారు.

# ఐక్య ఉద్యమాలతోనే ఇండ్ల స్థలాలు సాధ్యం

**–దశల వారి ఉద్యమాలకు జర్నలిస్టులు సిద్ధం కావాలి**
**–జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, – యుద్ధభేరీ మ్రోగించిన సొసైటీ అధ్యక్షులు**









**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మూడు దశాబ్దాల జర్నలిస్టుల సొంతింటి కల సహకారం చేసుకునేందుకు జర్నలిస్టులు ఐక్యతతో ఉద్యమాలకు సిద్ధం కావాలని ఖమ్మం స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్య క్షతన శనివారం జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకోసం జరిగిన యుద్ధ్భేరి సన్నహాక సమావేశంలో సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు పాల్గొని ప్రసంగించారు. అనేక ఏండ్లుగా జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారని కానీ జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగించటం బాధాకరమని అన్నారు. ఇప్పటికే అనేకమార్లు మంత్రులను, అధికారులను సంప్రదించామని కానీ అనుకున్న లక్ష్యం ఇంకా నెరవేర లేకపోవడం బాధను కలిగిస్తుందన్నారు. మూడు ప్రధాన జర్నలిస్ట్ యూనియన్లు అయిన ఐజేయు, టీజేఎఫ్, ఫెడరేషన్ తో పాటు హౌసింగ్ సొసైటీ కృషితో అధికారుల ఆమోదంతో ఏ అడ్డంకి లేకుండా ఇండ్ల స్థలాలు వచ్చాయనుకున్న సందర్భంలో కుంటి సాకులతో అడ్డు పడడం తీవ్ర నిరాశలకు లోనయ్యామని అన్నారు. మూడు ప్రధాన యూనియన్లు, హౌసింగ్ సొసైటీ తో పాటు ప్రెస్ క్లబ్ కమిటీతో కలసి ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యుద్ధభేరీ మ్రోగించిన సొసైటీ అధ్యక్షులు ప్రెస్ క్లబ్ వేదికగా యుద్ధభేరి మోగించారు.

ఈ కార్యక్రమంలో ఐజేయు ఉపాధ్యక్షులు మోహినుద్దీన్, టీజేఎఫ్ నగర ఉపాధ్యక్షులు అమరవరపు కోటేశ్వరరావు, పసుపులేటి సత్యనారాయణ, హెచ్ఎంటీవీ గణేష్, సీనియర్ సబ్ ఎడిటర్ అచ్చిరెడ్డి, ప్రెస్ క్లబ్ కోశాధి కారులు నామా పురుషోత్తం, బిక్కి గోపి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, జర్నలిస్ట్ నాయకులు టీఎస్ చక్రవర్తి, ఎస్.కె జానీపాషా, మేడి రమేష్, గోవింద్, సంతోష్, పాశం వెంకటేశ్వర్లు, పానకాలరావు, అంతోటి శ్రీనివాస్, ఖాసిం, ప్రభాకర్ రెడ్డి, మందుల వెంకటేశ్వర్లు, వేల్పుల నాగేశ్వరరావు, నరేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, వెంకట్ రెడ్డి, బాబు, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, బిక్షం, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన యస్.బి.ఐ.టి. విద్యార్థులు






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రాష్ట్ర స్థాయి డిప్లోమా స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో భాగంగా స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఫిబ్రవరీ 11 మరియు 12 తారీఖులలో హైదరాబాద్లోని రామంతాపూర్లో జరుగబోయే పోటీలకు తమ కళాశాల జట్టు ఎంపిక కావడం గర్వనీయమని వారు తెలిపారు. గత నెల కొత్తగూడెం రుద్రంపూర్లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో 6 జట్లు పాల్గొనగా తమ కళాశాల జట్టు విజేతగా నిలిచిందని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పాల్గొనబోయే విద్యార్థులు విజయం సాధించి ఖమ్మం జిల్లా కీర్తిని చాటాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొనబోయే జట్టు విద్యార్థులను యాజామాన్యం కలిసి స్ఫూర్తిని నింపి విజయాన్ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా.జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, డిప్లోమా ఎ.ఒ. జహీరుద్దీన్, ఫిజికల్ డైరెక్టర్స్ జగదీష్, శివాజి తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో భాజపా గెలుపు- పార్టీ శ్రేణుల సంబరాలు..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్ )–**
ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా పార్టీ మెజార్టీ స్థానాలు సాధించడంతో మండల కేంద్రంలో భాజపా పార్టీ మండల అధ్యక్షులు జుబ్బురు రమేష్ ఆధ్వర్యంలో నాయకులు శనివారం సంబరాలు చేసుకున్నారు. స్థానిక బిఆర్ అంబేద్కర్ సెంటర్లో ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాసులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఆప్ అవినీతి ప్రభుత్వానికి ఢిల్లీ ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని, దేశ రాజధాని ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై మరోసారి విశ్వాసాన్ని వ్యక్తం చేశారన్నారు. ఈ విజయంతో కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు లేదని, దేశంలోని ఏ రాష్ట్రంలో నైనా బిజెపి పార్టీకి సాటి రాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా పార్టీ నాయకులు, బాల వెంకటరెడ్డి, నాగళ్ళ నరసింహ,యన్నం శ్రీను, వెంకటేశ్వరావు, రమేష్, అప్పారావు, సైదులు, వెంకట్రావు, నాగేంద్రబాబు, పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్న చిన్న జీయర్ స్వామి



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–**
శ్రీ శ్రీ శ్రీ దండి రామాను జ చిన్న జీయర్ స్వామి శనివారం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారినీ దర్శించుకున్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ అధికారులు అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేకమైన పూజ కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు స్వామివారి ఆశీర్వాదములు పొందుకున్నారు.

# పైడి వెంకటేశ్వరరావును సన్మానించిన శివ మాల ధారణ స్వాములు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –**
మండల పరిధిలోని పట్వారి గూడెం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో శనివారం జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావును శివ మాల ధారణ ధరించిన స్వాములు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఎటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించిన ఆలయాల అభివృద్ధి కోసం ఆయన వంతు సహాయ సహకారాలు అందించి భక్తుల మన్ననలు పొందుతున్న నేపథ్యంలో అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ బాధ్యులు మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావుకు ఘనంగా అభినందనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకులు బొజ్జా రమేష్,ఆర్యవైశ్య సంఘం నాయకులు దుర్గాప్రసాద్,నాగేశ్వరరావు, స్వాములు పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎన్నికల్లో కమలం జోరు.

## -మొన్న మహారాష్ట్ర, నేడు ఢిల్లీ, రేపు తెలంగాణ.
## -బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు.




ఖమ్మం సూర్య మేజర్ న్యూస్

27 సంవత్సరాల తర్వాత దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడం చాలా సంతోషకరమని ఢిల్లీ అయినా గల్లి అయినా ప్రజలు బిజెపితోనే ఉన్నారని, ప్రియతమ ప్రధాని మోడీ మరియు అమిత్ షా సారథ్యంలో పార్టీ అంచెలంచెలుగా ఎదుగుతూ దేశాన్ని ప్రపంచంలోనే నెంబర్ వన్ గా తీర్చి దిద్దుతున్నారని కాబట్టే ఎక్కడ ఎన్నికలు జరిగిన ప్రజలు బీజేపీని గెలిపిస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు అన్నారు. ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ కి పెద్ద గాడిద గుడ్డు ఇచ్చారని ఈ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ పూర్తిగా తన ఉనికిని కోల్పోయిందని అన్నారు. అదేవిధంగా ఆప్ కంచు కోటలను బిజెపి అభ్యర్థులు బద్దలు కొట్టారని, దేశ ప్రజలచూపు ఇప్పుడు మోడీ పాలన, మరియు బీజేపి వైపు ఉన్నదని అన్నారు. ఢిల్లీ ప్రజలు వివేకవంతులు, విద్యావంతులు కాబట్టే అవినీతికి వ్యతిరేకంగా ప్రారంభించి, అవినీతి ఊబిలో కూరుకుపోయిన పార్టీని ఓటు అనే చీపురుతో ఓటమి పాలు చేశారని 12 సంవత్సరాలు అధికారంలో ఉండి కూడా దేశ రాజధాని ఢిల్లీ నీ అభివృద్ధి పథంలో నడపకుండా కేంద్ర ప్రభుత్వం మీద నేపము నెట్టుకుంటూ వచ్చారని ఢిల్లీని అవినీతి మరియు కాలుష్య కోరల్లోకి నెట్టివేశారని అన్నారు. ఇకపోతే దేశవ్యాప్తంగా జోడో యాత్ర మరియు న్యాయ యాత్ర చేసినటువంటి రాహుల్ గాంధీని మరియు కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు. ఇదే ఉత్సాహంతో రేపు తెలంగాణలో జరిగే మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా విజయ ఢంకా మోగిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నో అబద్ధపు, అలివికాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ సంవత్సరం కాలం అయినప్పటికీ ఇప్పటివరకు పథకాలు అమలు చేయకుండా కాలం వెళ్ల బుచ్చుతున్న రేవంత్ రెడ్డి నీ కూడా తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఢిల్లీ ప్రజలు మార్పు కోరుకున్నట్లే తెలంగాణ ప్రజలు కూడా మార్పు కోరుకుంటున్నారని రాబోయే కాలంలో తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కారు వస్తుందని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు.

# బదిలీ అయిన ఎంఈఓ వెంకటేశ్వర్లకు ఘన సన్మానం

## - సేవలు కొనియాడిన ఎంఈఓ వెంకట్, ఉపాధ్యాయులు

కామేపల్లిసూర్య మేజర్ న్యూస్



కామేపల్లి మండల విద్యాశాఖ అధికారిగా సుమారు రెండు ఏళ్ల పాటు బాధ్యతాయుతంగా సమర్థవంతంగా విధులు నిర్వహించి ఇటీవల బదిలీ అయిన ఎంఈఓ కొత్తపల్లి వెంకటేశ్వర్లను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. గోవింద్ రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో కొత్తపల్లి ని సన్మానించి వారి సేవలను కొనియాడారు.అదే విధంగా ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టి విద్యాభివృద్ధికి, ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేస్తున్న గుగులోత్ వెంకట్ ను కూడా ఘనంగా సన్మానించారు. మండల నోడల్ ఆఫీసర్, గోవింద్రాల హై స్కూల్ హెచ్ఎం బి. నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వీడ్కోలు, సన్మానోత్సవ కార్యక్రమంలో కాంప్లెక్స్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యా యులు వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఎన్ఓ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమగ్ర విద్యాభివృద్ధికి, సమాజ అభ్యున్నతికి, ముఖ్యంగా ఎస్ఎస్సి లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చి ఆదర్శంగా నిలవాలని అన్నారు. చేసే పనిని బట్టే సమాజంలో గౌరవప్రదమైన ఉపాధ్యాయ వృత్తికి తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. గరిడేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటమళ్ళ పవన్ ఎంఈఓ లు, ఎం ఎన్ ఓ పై ప్రత్యేక కవితలు రాసి ఆలపించి అందరిని ఎంతగానో ఆకట్టుకున్నారు. ఘనంగా నిర్వహించిన ఈ వీడ్కోలు సన్మానోత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి. జ్యోతి, కోటేశ్వరరావు, రమేష్, నిర్మల, జిల్లా నాయకులు కొండి కుమారస్వామి, తోట శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

## -ఏఐటియుసి జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్




ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులకు గత ఏడు నెలలుగా పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి అని ఏఐటియుసి ఖమ్మం జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు పేర్కొన్నారు.ఏఐటియుసి ఆధ్వర్యంలో శనివారం నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ హాస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కు షరతులతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నెలలు గడుస్తున్నా తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో ఏడు నెలా నుంచి వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులందరూ పేద కుటుంబాలకు సంబంధించిన కార్మికులు ఉన్నందున జీతాలు రాకపోవడంతో కుటుంబాల నిర్వహణ భారంగా మారాయని అన్నారు. గత ఏడు నెలలుగా బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు కొద్ది నెలల జీతం ఇచ్చి అనంతరం చేతులెత్తేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టర్లకు, ప్రభుత్వానికి మధ్యలో కార్మికులు నలిగిపోతున్నారని అన్నారు.క్రితం పిలిచిన టెండర్ లో వీరి జీతాలు 13,600 రావాల్సి ఉండగా కేవలం 11,000 మాత్రమే జీతాలు చెల్లిస్తున్నారని తెలిపారు.పిఎఫ్ డబ్బులను కూడా తక్కువగా చెల్లిస్తున్నారని ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు జీతాలను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో రాబోవు రోజుల్లో నిరవధిక సమ్మెను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటియూసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ,ఆసుపత్రి కార్మికులు విరలాల్,కమల, సాయి,సైదా,అనిత,వీరా కుమారి,సూజాత ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో గ్రామ కార్యదర్శి జినుగు సీతారాములు మృతి (53)



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 8 : పట్టణంలో గల విద్యానగర్ కాలనీకి చెందిన జినుగు సీతారాములు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తన నివాస గృహం లో తుది శ్వాస విడిచారని కుటుంబ సభ్యులు తెలిపారు ఇతనికి భార్య స్వర్ణ ఒక కూతురు ఉన్నట్లు వారు తెలిపారు ఇతను గతంలో కల్లూరు మండలంలో పలు గ్రామాల్లో గ్రామ కార్యదర్శి గా విధులు నిర్వర్తించారు ప్రస్తుతం సత్తుపల్లి మండలం బేతుపల్లి గంగారం లో గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు .

# కొర్లబోడు తండాలో సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి 8 ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని కొర్ల బోడు తండా గ్రామ పంచాయతీలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నయ్య నాయక్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో చిన్నయ్య నాయక్ మాటాడుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నమెంట్ ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న పేదవాడి ఆరోగ్యంపట్ల నిబద్ధతతో ముఖ్యమంత్రి సహాయనిది నుండి భూక్యా చందల్ తండ్రి నందియ కి 37,500 రూపాలయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం మండల ప్రెసిడెంట్ యూత్ కాంగ్రెస్ భూక్యా చిన్నయ్య నాయక్ బాణోత్ రాజ్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షులు భూక్యా వెంగళ్, భూక్యా వీరన్న, భూక్యా భాస్కర్, భూక్యా రామ్మి లాల్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ప్రణాళికతో చదివి విజయం సాధించాలి

## -మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్జున్ సందేశం



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి 8 ఖమ్మం జిల్లా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, నేలకొండపల్లి నందు టాస్క్ ఆధ్వర్యంలో రెండు రోజుల అర్థమెటిక్ అండ్ రీజనింగ్ శిక్షణ కార్యక్రమము నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ హాస్పటల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్జున్ మాట్లాడుతూ విద్యార్థులందరూ టాస్క్ ద్వారా ఉద్యోగము పొందుటకు కావలసిన స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాల్సిందిగా కోరారు. ముఖ్యంగా యువత తమ విలువైన సమయము ను వృధా చేయకుండా కళాశాలలో ఉన్న సదుపాయాలను, వనరులను వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఏ పరంజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులందరూ పట్టుదల క్రమశిక్షణ కలిగి నిరంతరం అధ్యయనం చేయడం ద్వారానే ఉన్నత స్థితికి రావాలని కోరారు. కళాశాల టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెచ్చిన టీట్ యాప్ లో రిజిస్టర్ అయ్యి ఉద్యోగాలకి సంబంధించిన నోటిఫికేషన్ తో పాటు కావలసిన స్కిల్ ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత పౌరుల గౌరవాన్ని కాపాడటంలో కేంద్రం విఫలం

**-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**

**-మోడీ, ట్రంప్ దిష్టి బొమ్మలు దహనం**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ప్రపంచ వేదికపై భారత పౌరుల గౌరవాన్ని హక్కులను కాపాడటంలో బిజెపి ప్రభుత్వం విఫలం అయింది అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశానుసారం టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శ్రేణులతో కలిసి పాత బస్టాండ్ వద్ద మోడీ, ట్రంప్ దిష్టి బొమ్మలు దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావులు మాట్లాడుతూ.. అక్రమాలకు దారుల పేరుతో 104 మంది భారతదేశ పౌరుల చేతులకు సంకెళ్ళు వేసి పంపించిన ప్రధాని మౌనంగా ఉండడానికి సిగ్గుచేటని ఆరోపించారు. భారతదేశ పౌరుల పట్ల అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యవహరించిన తీరును కేంద్ర ప్రభుత్వం ఖండించకపోవడం పట్ల దేశ పౌరులపై ఆయనకున్న ప్రేమ ఏంటో నిరూపితమైందని విమర్శించారు. అమెరికాలోని వీసాలు లేని వలస ప్రజానీకాన్ని కాళ్లు చేతులకు బేడిలు వేసి సైనిక విమానాల్లో తరలించడం దుర్మార్గమైన చర్య అని ఇది అమెరికా దురహంకార చర్య గా భావిస్తు తీవ్రంగా ఖండిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఇలాంటి ఆందోళనకరమైన పరిణామాలు జరుగుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఉదాసీనంగా నిస్సహాయంగా వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరి క్షమించరానిదని సొంత పౌరుల పట్ల ధైర్యం నిబంధన బహిర్గతం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, దొబ్బల సౌజన్య , ఏ.ఐ.సి.సి.సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటా బాబా, జిల్లాఎస్సి సెల్ అధ్యక్షులు బొడ్డ బొందయ్య,కార్పొరేటర్లు రాపర్తి శరత్, కన్నం వైష్ణవిప్రసన్న, గజ్జల లక్ష్మీ వెంకన్న, పాకలపాటి విజయనిర్మలశేషగిరి,చామకూరి వెంకటనారాయణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, మద్ది వీరారెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు అంజనీకుమార్, జిల్లా ఓ .బి.సి.సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల వెంకన్న, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,నగర ఓ.బి.సి, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్,వాసిం భాయ్, కిలారి వెంకటరమణ, దొడ్డా ప్రవీణ్, సంపటం నరసింహారావు, బండి నాగేశ్వరరావు, షేక్ పాషా, షేక్ రజి భాయ్, గద్దం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, తల్లాడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్,బచ్చలకూరి నాగరాజు, కాళంగి కనకరాజు, బత్తుల బ్రహ్మారెడ్డి, ఫరీద్ ఖాద్రి,దారమల్ల భాస్కర్, కొత్తపల్లి పుష్ప, జ్యోతి, లక్ష్మి, సాయికిరణ్, కటిక కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# అక్రమ రవాణా రహిత సురక్షిత గ్రామాలు నిర్మిద్దాం

**-మై ఛాయిసెస్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ క్రాంతి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
మానవ అక్రమ రవాణా గురించి పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండి కలిసికట్టుగా పనిచేస్తే అక్రమ రవాణాన్ని కట్టడి చేయడం సురక్షిత గ్రామాలను నిర్మించడం సాధ్యమేనని మై ఛాయిసెస్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్ క్రాంతి పిలుపునిచ్చారు.స్కోప్ ఆర్డి మై చాయిసేస్ ఫౌండేషన్ సిం క్రోని సంస్థ వారి ఆధ్వర్యంలో స్థానిక రాజేశ్వరపురం ఉన్నత పాఠశాల నందు సురక్షిత గ్రామ కార్యక్రమం ఏర్పాటుచేసినారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని , నివారించడానికి ఉమెన్ సేఫ్టీ వింగ్ పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం తో కలిసి 2018 నుంచి అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు .మాయ చేసి ఫౌండేషన్ ఆపరేషన్ రెడ్ అలర్ట్ ద్వారాపోలీసు శాఖ సహకారంతో అక్రమ రవాణాన్ని నిర్మూలించడానికి నిరంతరం కృషి చేస్తు దని తెలిపారుగత నెలలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ లో కూడా కీలక పాత్ర పోషించామని తెలిపారు సురక్షిత గ్రామ కార్యక్రమంలో రక్షక్ నోడల్ టీచర్ గ్రామ మిత్ర మరియు కమ్యూనిటీ లీడర్ అనే నాలుగు పాత్రలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని వారి ద్వారా గ్రామంలో ఎవరూ కూడా అక్రమ రవాణాకు బాల్యవివాహాలకు బాలలపై లైంగిక హింసకు బాల కార్మికులుగా మారకుండా ఉండేందుకు నిరంతరం నిఘా వ్యవస్థల పని చేస్తారని తెలిపారు బాల బాలికలు చదువు మీద దృష్టి పెట్టాలని ఇతర వ్యాపకాలు చెడు అలవాట్లు దూరంగా ఉండాలని సెల్ ఫోన్ ని కేవలం మంచి పరిజ్ఞానం తెలుసుకోవడానికి మాత్రమే వినియోగించాలని హేతువు పలికారు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ వాట్సాప్ యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలను వీలైనంత తక్కువగా వినియోగిస్తూ పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని మంచి పరిజ్ఞానాన్ని అందించేవి పుస్తకాలు మాత్రమేనని తెలిపారు.పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు నరసింహారావు మాట్లాడుతూ అక్రమ రవాణా నిర్మూలించడానికి పోలీసు వ్యవస్థలో ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.అక్రమ రవాణా అనేది ఏ రూపంలోనైనా ఎవరైనా చేయడానికి ఆస్కారం ఉందని తెలిపారు.అక్రమ రవాణా ద్వారా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని, అక్రమ రవాణా చేసిన తర్వాత వారిని బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి నెట్టడం , బలవంతపు వెట్టిచాకిరి వ్యవస్థ, అవయవాలను అమ్మడం మత్తు పదార్థాలు అలవాటు చేసి వాటి రవాణాకి వినియోగించడం లాంటి హీనమైన చర్యలు చేస్తున్నారని అటువంటి వాటన్నిటికీ కూడా అప్రమత్తంగా ఉంటూ అనుమానం వస్తే వెంటనే డైల్ 100 లేదా 1098 లకు తెలిపి సహాయం పొందవచ్చు అన్నారు. అనంతరం సింక్రోని సంస్థ బాధ్యులు మానవ అక్రమ రవాణా ఏ విధంగా జరుగుతుంది దాని నుంచి బయటపడాలంటే ఏం చేయాలి అనే అంశాల పట్ల స్కిట్ నాటిక ద్వారా బాలలకు గ్రామస్తులకు అవగాహన కల్పించారు స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత మాట్లాడుతూ బాలలు తమకున్న హక్కుల వినియోగించుకుని సమాజానికి మంచి పౌరులుగా ఉపయోగపడే విధంగా తయారు కావాలని కోరారు బాల్య వివాహ హేలు బాల కార్మిక వ్యవస్థ బాలలపై లైంగిక దాడి బాలల అక్రమ రవాణా అనేవి బాలలపట్ల మహమ్మారిలా తయారయ్యాయని వీటన్నిటిని రూపుమాపి బాలల భవిష్యత్తుని బంగారమయం చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత , ఏ హెచ్ టియు బాధ్యులు నరసింహారావు, హెడ్ కానిస్టేబుల్ ఖాన్, ఏ సి డి పి ఓ రత్నకుమారి, సూపర్వైజర్ లక్ష్మీ కుమారి, సింక్రోని సంస్థ బాధ్యులు సావిత్రి శివకుమార్ అభిషేక్ కపర్ది రంజని విశాలాక్షి కార్తీక్ వెంకట్ ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడిని ఘనంగా సన్మానించిన కైకొండయి గూడెం యూత్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**





కైకొండయి గూడెంలో ఈరోజు సాయంత్రం నాయి బ్రాహ్మణ సేవ సంఘానికి ఖమ్మం నగర అధ్యక్షుడిగా యలమందల జగదీష్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగ కైకొండాయి గూడెం యూత్ ఆధ్వర్యంలో భారీగా సంబరాలు నిర్వహించారు.టపాసులు కాల్చి,స్వీట్స్ పంచి,కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన కైకొండయి గూడెం యూత్ సభ్యులు.ఈ సందర్భంగా కైకొండైగూడెం అంత పండగ వాతావరణం నెలకొంది.అనంతరం పూలమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ నాకు సహకరించిన నాతోటి నాయి బ్రాహ్మణ సంఘం నాయకులకు,కైకొండాయి గూడెం యూత్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.ఖమ్మం పట్టణంలో ఉన్న నాయి బ్రాహ్మణలకే కాకుండా మన కై కొండై గూడెం లో ఉన్న వాళ్ళకి కూడా ఏ సమస్య వచ్చిన ముందుండి న్యాయం జరిగేలా చూస్తానని, కైకొండాయిగూడెం అభివృద్ధి లో ముందు ఉండేలా నా వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కైకొండాయి గూడెం యువకులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఢిల్లీలో బీజేపీ విజయంపట్ల సంబురాలు...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో అధికార ఆమ్ ఆద్మీ పార్టీని బీజేపీ మట్టి కరిపించిందని జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం వెలువడిన ఫలితాలలో బీజేపీ విజయం పట్ల మండల నాయకుల ఆధ్వర్యంలో వారు కూసుమంచి సెంటర్ నందు బాణాసంచా కాల్చి, స్వీట్లు తినిపించుకుని సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో కూడా త్వరలో జరగనున్న స్థానిక పోరులో బీజేపీ విజయ దుందుభి మోగిస్తుందని జోస్యం చెప్పారు. ఢిల్లీలో కాంగ్రెస్ కనీసం ఖాతా తెరవలేదని ఎద్దేవా చేశారు. ప్రజలలో కాంగ్రెస్ పట్ల విశ్వాసం లేదని తేలిపోయిందని అన్నారు. రానున్న రోజులలో తెలంగాణలో కూడా బీజేపీదే అధికారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బెల్లం మురళి, గడ్డం వెంకటేశ్వర్లు, కొత్త శ్రీనివాసరెడ్డి, మంద చంద్రశేఖర్ గౌడ్, బద్దం వెంకటరెడ్డి, పిట్టల వేణు, గుండ విజయపాల్ రెడ్డి, కూరపాటి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## వీఎం బంజర్‌లో దోమల నివారణ చర్యలు




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**
పెనుబల్లి మండలంలో దోమలు ఉధృతి దృష్ట్యా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. పెనుబల్లి మండలం వియ్యం బంజర గ్రామంలో దోమల నివారణకు శనివారం రాత్రి వియ్యం బంజర పంచాయతీ సిబ్బంది ప్రత్యేక అధికారి ఎంపీడీవో అన్నపూర్ణ ఆదేశాలతో వీధి వీధిన ఫ్యాకింగ్ దోమల మందు పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జమలాపురం శ్రీ శ్రీని వాసునికి ప్రత్యేక పూజలు


**ఎరుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం ప్రధాన అర్చకులు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పంచామృతాలతో సర్వాంగాభిషేకం,స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. స్వామివారికి సాలగ్రామ మూల విరాట్ కు పంచామృతాలతో సర్వాం గాభిషేకం ఘనంగా నిర్వహించి వివిధ రకాలైన పుష్పాలతో,ముత్యాల కవచ అలంకారంతో శోభాయ మాన ముగా స్వామివారిని అమ్మ వార్లను అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.వివిధ గ్రామాలనుంచి వచ్చిన భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన సమర్పించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. స్వామివారి నిత్య అన్నదాన పథకానికి బనిగండ్లపాడు గ్రామానికి చెందిన అడ్వకేట్ కోనా చంద్రశేఖర్ గుప్త స్నేహితులు హైదరాబాద్ నగరానికి చెందిన నర్సింగోజు శశాంక్ కావ్య దంపతులు ఒక లక్ష 116 రూపాయలు విరాళంగా ఆలయ ఈవో



కొత్తూరు జగన్మోహన్రావు,ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ లకు అందించారు.వారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శేష వస్త్రములు,ప్రసాదములు అందించారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్స్ శరణ్య, సాయి, ఆలయ సూపర్నెంటెడ్ విజయ కుమారి,సీనియర్ అసిస్టెంట్ డి సోమయ్య, అర్చకులు మురళి మోహన్ శర్మ,రాజీవ్ శర్మ, వెంకటరమణ, సుదర్శనశాస్త్రి, రఘురామకృష్ణ శాస్త్రి, ఆలయ సిబ్బంది,దాత కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# సేవాలాల్ జయంతి సన్నాహక సమావేశం విజయవంతం



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

సేవాలాల్ మహరాజ్ 286వజయంతి ఉత్సవాల సన్నాహక సమావేశం విజయవంతంగా ముగిసినట్టు బంజారా నాయకులు తెలిపారు. శనివారం మంత్రిక్యాంపు కార్యాలయంలో నియోజక వర్గ నాయకులు సమావేశమై శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలని అందుకు ఫిబ్రవరి 15లేదా 16న నిర్వహించేందుకు ఏకాభిప్రాయం తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మున్సిపాలిటీ, నాలుగు మండలాల బంజారా నాయకులు, పెద్దలు, ఉద్యోగసంఘాల నాయకులు పాల్గొన్నట్లు వారు తెలిపారు.

# పెర్ఫార్మెన్స్ రిలేటెడ్-పే (పీ.ఆర్.పీ) ని ఇవ్వాలి

## -జీఎంకు మెమోరాండంను ఇచ్చిన సీఎంఓఏఐ కమిటీ సభ్యులు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-**

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జిఎం ఎం షాలేం రాజు ని కలిసి కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహారావు, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘ సభ్యులు శనివారం కలిసి పెర్ఫార్మెన్స్ రిలేటెడ్-పే (పీ.ఆర్.పీ) ని ఇవ్వాలని కోరారు. అలాగే వారు మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం 2022-23, 2023-24లో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడంలో అధికారుల పాత్ర ఎంతగానో ఉందని దానికి సంబంధిం చిన పెర్ఫార్మెన్స్ రిలేటెడ్-పే (పీ.ఆర్.పీ) ని ఇంతవరకు అధికారులకు అందజేయలేదని తెలిపిన ఆర్థిక సంవత్సరం (పీ.ఆర్.పీ) లను కోల్ ఇండియా సంస్థ వారు జూన్ 2024 లో చెల్లించారని, కానీ సింగరేణి సంస్థలో ఇంతవరకు ఆ ఊసే లేదని అధికారులు అసంతృప్తి, ఆందోళన చెందుతున్నారని సరైన వసతులు లేకున్నా కూడా, సంస్థ అభివృద్ధి కొరకు



అహర్నిశలు శ్రమిస్తున్న అధికారులను ప్రోత్సాహ పరిచే పెర్ఫార్మెన్స్ రిలేటెడ్-పే (పీ.ఆర్.పీ) ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా జిఎం స్పందిస్తూ పెర్ఫార్మెన్స్ రిలేటెడ్-పే (పీ.ఆర్.పీ) లను ఇప్పించుటలో తన వంతు కృషి చేస్తానని అలాగే ఈ మెమోరాండంను పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రమేష్, అజ్మీర శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ ఏ. ఉపేందర్ బాబు, జాయింట్ సెక్రెటరీ ప్రదీప్, జాయింట్ ట్రెజరర్ వై.వి. రావు, బీఈసీ సభ్యులు యాదగిరి, శేషశ్రీ,కొత్తగూడెం ఏరియా సీఎంఓఏఐ సభ్యులు పాల్గొన్నారు.


# ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శనివారం పర్యటించారు. పర్యట నలో భాగంగా ఖమ్మం వైరారోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లలితా జ్యువెలరీని ప్రారంభించారు. వీడియోస్ కాలనీలోని రామాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం నగరంలోని బల్లేపల్లిలో గల ఆరోగ్య మాత చర్చి, ఎస్ఆర్ గార్డెన్స్, ఖమ్మం రూరల్ మండలంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్, రాం లీలా ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు.







# కల్వకుంట్ల కవిత మీద ఆరోపణలను ఖండించిన టీబీజీకేఎస్

## -రాబోయే యూనియన్ ఎలక్షన్లలో కార్మికులే వారికీ బుద్ధి చెప్తారు

## -టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మెజ్జర్ న్యూస్)-**

టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పైన ఐఎన్టీసీ నాయకులు జన ప్రసాద్ తప్పుడు మాటలు మాట్లాడడం సరైన పద్ధతి కాదని టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం అన్నారు.శనివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ టీబీజీకేస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన నాటినుండి కల్వకుంట్ల కవిత సింగరేణి కార్మికులకు సీఎం కేసీఆర్ తో మాట్లాడి అనేక హక్కులు తీసుకురావడం జరిగిందన్నారు. సకలజనుల సమ్మె కాలానికి సమ్మె చేసి నష్టపోయిన జీతం తిరిగి చెల్లించడం,తెలంగాణ ఇంక్రిమెంట్ ఇవ్వడం, 3200 పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాలు ఒకే దఫా ఉద్యోగం ఇప్పించడం, కరెంటు కటింగు వన్ పర్సెంట్ కోలిండియాలో లేనివిధంగా నిలుపుదల చేయడం, కోలిండియాలో లేని విధంగా మ్యాచ్ గ్రాంట్ పదికి పది లక్షల కలిపి ఇవ్వడం, గతంలో ఉన్న యూనియన్లు ఏసీ కోసం రూ 1500 లు కరెంట్ బిల్లు కడతామంటే ఒప్పుకొని యాజమాన్యం టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షులు చొరవతో ఉచితంగా ఏసీలకు కరెంటు ఇవ్వడం జరిగిందని గుర్తు చేసారు. కోలిండియాలో లేని తండ్రులకు కార్పొరేట్ వైద్యం రూ 1కోటి వరకు ఖర్చు పెట్టే విధంగా చేయడం జరిగిందన్నారు. వృత్తి పన్ను 1%ను శాశ్వతంగా రద్దు చేయడం జరిగిందని, ప్రాఫిట్ బోనస్ 16% ఉన్నదానిని 32% వరకు మొత్తం



నికర లాభంలో నుండి ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇప్పుడున్న యూనియన్స్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినా రూ 4700 కోట్ల నుండి రూ 2289 కోట్లు పక్కనపెట్టి 16.7% గా 2411కోట్లను పంచడం జరిగిందన్నారు. ఐ ఎన్ టియూసి గోల్డెన్ హ్యాండ్ షేక్ పేరు మీద కార్మికులకు రూ 4000లు చొప్పున ఇచ్చి దాదాపు 10,000మంది కార్మికులను తీసివేసారన్నారు. ఇటువంటి మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని రాబోయే ఎలక్షన్లలో కార్మికులే వారికీ బుద్ధి చెప్తారన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య , కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాస్ సెంట్రల్ కమిటీ మెంబర్స్ రా సూరి శంకర్, కాగితపు విజయ్ కుమార్,మీసాల మురళి,అశోక్,రవి వర్మ,సూర్యనారాయణ, సూరజ్ రాజకుమార్,తిరుపతి,అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఆర్గానిక్ మేళా లి(సంత)



**సూర్య ప్రతిది ఖమ్మం**

54 డివిజన్ ఇంటిగ్రేటెడ్ వెజ్, నాన్ వెజ్ మార్కెట్వీడియోస్ కాలనీలో పిబ్రవరి 8,9 తేదీలలో జరుగు ఆర్గాన్ మేళా ను లి వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శనివారం ప్రారంభించారు. ఈ మేళా లో సేంద్రియ పద్ధతిలో సాగు చేసి పండించిన కూరగాయలు, పండ్లు చిరుధాన్యాలు,దంపుడు బియ్యం,దేశవాళి ఆవు నెయ్యి,గానుగ నూనెలు,వనమూలికల పొడులు ,పసుపు,బెల్లం,తేనె,చేనేత వస్త్రాలు, జ్యూట్బిబ్యాగులు స్టాల్స్ లో అమ్మకానికి అందుబాటులో ఉంటాయి.

# కొండరెడ్ల కుటుంబాల ఆర్థిక అభివృద్ధికి మౌలిక వసతులు కల్పిస్తాం

## -జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





దమ్ముపేట,సూర్య(మేజర్ న్యూస్)-

కొండరెడ్ల గ్రామాలలో నివసిస్తున్న కొండరెడ్ల ఉమ్మడి కుటుంబాలను గుర్తించి వారు జీవనోపాధి పెంపొందించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వారికి కావలసిన మౌలిక వసతులు కల్పిస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం దమ్మపేట మండలం పూసుకుంట గ్రామంలోని కొండరెడ్ల గిరిజన కుటుంబాలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ తో కలిసి ఇంటింటికి తిరిగి వారు ఆర్థికంగా వెసులుబాటు కల్పించుకొని జీవనోపాధి కల్పించుకోవడానికి తీసుకోవలసిన మౌలిక వసతులపై వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండరెడ్ల గిరిజన కుటుంబాలకు చదువుకున్న పిల్లలు ఉంటే వారి చదువుకు తగ్గట్టు కంప్యూటర్,మొబైల్ రంగాలకు సంబంధించిన శిక్షణలు ఇప్పించి ఆర్థిక వెసులుబాటు కల్పించాలని, రోగాల బారిన పడినప్పుడు మూఢనమ్మకాలను నమ్మకుండా ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి చికిత్సలు చేయించుకునేలా చూడాలని, గ్రామాలలో దొరికే ఆయుర్వేదిక్ ఔషధ గుణాలకు సంబంధించిన మొక్కల ప్రాముఖ్యత గురించి వారికి తెలియజేయాలని, సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల వైపు దృష్టి మళ్లెల ప్రోత్సహించాలన్నారు. పశు పోషణకు సంబంధించిన షెడ్ల నిర్మాణం చేపట్టి పాల డైరీ సౌకర్యం కల్పించాలని, పొలాలు ఉన్నవారికి ఆయిల్ ఫాం పంటలు వేయించి అంతర్పంటలుగా పేరడీకి సంబంధించిన కూరగాయలు, ఆకుకూరలు వేసుకునేలా చూడాలన్నారు. ప్రతి ఇంటికి న్యూట్రిషన్ కిట్లు అందించాలని, ఉమ్మడి కుటుంబాలతో కలిసి ఉన్నవారికి బర్రెలు, గొర్రెలు, ఆవులు, మేకలు ఇప్పిస్తామని, వాటి మేత కొరకు మునగ చెట్లు వేరుశెనగ చెట్లు, సుబాబుల్ చెట్ల మొక్కలు వేసుకునేలా శిక్షణ ఇప్పిస్తామని, మొక్కలు నాటిన తర్వాత వాటి సంరక్షణకు ఇనుపకంచేలాంటిది ఏర్పాటు చేస్తామని అన్నారు. ఫారెస్ట్ లో ప్లానిటేషన్ ఏర్పాటు కొరకు మండల ంలోని పాఠశాలల పిల్లల ద్వారా గింజలు నాటించి వాటి సంరక్షణ చూడాలని, ఆ పిల్లలకు కలెక్టర్ ద్వారా ప్రోత్సాహకాలు అందిస్తామని వారికి ప్రోత్సహించాలని ఫారెస్ట్ అధికారులకు సూచించారు. అనంతరం ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలు ఉన్నవారికి పరిష్కరిస్తామని, ఆధార్ కార్డులు అందిస్తామని, రవాణా సౌకర్యం కొరకు ఆటో ట్రాలీ అందిస్తామని, పెరటి కోళ్ల పెంపకానికి గిరిజన రైతులు ముందుకు రావాలని, పెరటి కోళ్ళ తో పాటు కౌజు పిట్టలు, బాతులు ఇప్పిస్తామని అన్నారు. పశువుల పెంపకం ద్వారా జీవామృతం తయారు చేయవచ్చని, దాని ద్వారా పంట పొలాలకు ఎరువుగా ఉపయోగించుకోవచ్చని, గ్రామంలో ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని, నిరుద్యోగ యువతకుకావలసిన సిమెంట్ పోల్ మేకింగ్ యూనిట్, ఇటుకల తయారీ మిషన్ అందిస్తామని, ఈజీఎస్ జాబు కార్డు ఉన్నవారికి ఉన్నతి పథకం ద్వారా సంవత్సరానికి రూ 500 ల బీమా చేయిస్తామని దాని ద్వారా రూ 2లక్షల బీమా తో పాటు ఏదైనా ప్రమాదం జరిగితే నష్టపరిహారం పొందవచ్చని అన్నారు. అనంతరం చేపల చెరువును పరిశీలించారు. ఫారెస్ట్ వారి అడ్డంకులతో ఆగిన రోడ్డు నిర్మాణం గురించి ఫారెస్ట్ అధికారులతో చర్చించి ఫారెస్ట్ కి ఎటువంటి ఇబ్బందులు లేకుండా రోడ్డు నిర్మాణం చేపట్టడానికి అనుమతులు త్వరితగతిన ఇవ్వాలని డి.ఎఫ్.ఓకు సూచించారు. అనంతరం గ్రామంలోని కమ్యూనిటీ హాల్లో అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఉమ్మడి కుటుంబంగా కలిసున్న ఫ్యామిలీ లకు ఇండ్లు, చేపల చెరువుల నిర్మాణం, ఉపాధి అవకాశాలకు మునగ చెట్లు, రవాణా సౌకర్యానికి ఆటో ట్రాలీ, పశువుల మేత కొరకు సుబాబుల్ చెట్లు, కమ్యూనిటీ భూములలో గడ్డి విత్తనాలు పెంచేలా, నీటి కుంట చేపల పెంపకం కొరకు, ఇంటిలో వంట చేసుకోవడానికి ఎలక్ట్రికల్ మరియు సోలార్ విద్యుత్ కి సంబంధించిన ప్రతిపాదనలు తయారుచేసి తనకు పంపించాలని, కొండ రెడ్ల గిరిజన కుటుంబాలు గొడవలు చేసుకోకుండా ఆలోచనలు పదును పెట్టి కష్టపడి పనిచేసి అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మీకు కావాల్సిన మౌలిక వసతుల గురించి మీ దగ్గరికి వచ్చే అధికారులకు క్లుప్తంగా తెలియజేయాలని, ప్రస్తుతం ఐటీడీఏ ద్వారా కొండ రెడ్ల గిరిజన కుటుంబాలలోని యువతి యువకులకు వెదురుతో వివిధ రకాలైన కళాఖండాలు తయారు చేయడానికి కేరళలో శిక్షణ ఇప్పిస్తామని, ఉత్సాహంగా ఉన్న గిరిజన కుటుంబాలకు తేనెటీగల పెంపకం శిక్షణ అందిస్తామని అన్నారు. గత మాసంలో మంత్రివర్యులు సందర్శించినప్పుడు గ్రామస్తులు కోరిక మేరకు టెంట్ హౌస్, పవర్ టిల్లరలతో పాటు రూ 21,లక్షల 80,వేలతో వివిధ యంత్రాలు ఇవ్వడానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ప్రాజెక్టు అధికారి .. రాహుల్.. దమ్మపేట రేంజ్ అటవీ అధికారి కరుణాకర చారి, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, తాసిల్దార్ వాణి, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, డి ఈ శ్రీనివాస్, ఐటీడీఏ డి ఈ బాపనయ్య, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో సుధాకర్, డీఎఫ్ఓ కరుణాకర చారి, జేడీఎం హరికృష్ణ మరియు ఇతర శాఖల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడల్లో సిల్వర్ మెడల్ సాధించిన గిరిజన ఆణిముత్యం హర్ష ప్రధ

## -టైక్వాండో క్రీడలో సిల్వర్ మెడల్ రాష్ట్రానికిదే తొలిసారి

## -హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు




ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్)

జారండ్ రాష్ట్రంలో నిర్వహించిన నేషనల్ ట్వేకొండో అండర్ 73 కేజీ విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన ఆదివాసీ ఆణిముత్యం పాయం హర్ష ప్రధ సిల్వర్ మెడల్ సాధించి తెలంగాణా రాష్ట్ర కీర్తి పతాకను ఎగురవేసింది. హర్షప్రధ అత్యంత మారు మూల ప్రాంతమైన ఆళ్ళపల్లి మండలం కొమ్ము గూడెం గ్రామానికి చెందిన పాయం పోతయ్య రమాదేవి దంపతుల కుమార్తె హర్షప్రధ తెలంగాణ రాష్ట్రానికి తొలిసారిగా టైక్వాండో క్రీడలో సిల్వర్ మెడల్ సాధించి అటు రాష్ట్రానికి మండలానికి కీర్తి గడిచిపెట్టింది. తెలంగాణ రాష్ట్రానికి ఇంతవరకు టైక్వాండో క్రీడ లో ఎలాంటి మెడలు ఎవరూ తీసుకురాకపోవడం మన జిల్లా గిరిజన బిడ్డ తీసుకురావడం ఇదే తొలిసారి కావడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులు ఆళ్లపల్లి మండల వాసులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు సాధించే విధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మరెన్నో పథకాలు తీసుకొచ్చే విధంగా గిరిజన బిడ్డపై చొరవ తీసుకొని సహాయ సహకారాలు అందించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వాసులు అల్లపల్లి మండలం వాసులు కోరుకుంటున్నారు.

# కార్మిక వర్గ పోరాట దిక్సూచి మంచికంటి

## -సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-

కార్మిక వర్గ పక్షపాతి మంచికంటి రాంకిషన్ రావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక మంచికంటి భవన్లో మంచికంటి ముప్పై ఒకటవ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ముందుగా మంచికంటి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబానికి దత్త పుత్రుడుగా వెళ్ళినప్పటికి పేదలు కార్మికుల కోసమే తన జీవితాన్ని అంకితం చేశాడన్నారు. కామంచికల్ గ్రామంలో తన వాటా కింద వచ్చిన వందల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసి పేదల పట్ల తనకున్న ప్రేమను చాటుకున్నారని కొనియాడారు. ఖమ్మం ఎంఎల్ఏ గా ప్రజలకు ఖమ్మం ప్రజలకు సేవ చేస్తూనే కొత్తగూడెంలో కార్మిక ఉద్యమాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారు అని అన్నారు. ఎంఎల్ఏ గా ఉంటూ అతి సాధారణ జీవితం గడిపాడని నిరంతరం ప్రజల కోసం పరితపించే వ్యక్తి మంచికంటి అన్నారు.ప్రజా ఉద్యమంలో ఎన్నో కేసులు నిర్బందాలు ఎదురైన తను నమ్మిన ఎర్రజెండాను వీడలేదని అనారోగ్యంతో ఉన్న జైలు అధికారులు కాళ్లకు చేతులకు సంకెళ్లు వేసి హాస్పిటల్ కి తీసుకెళ్లి చిత్రహింసలు పెట్టిన కమ్యూనిస్టు ఉద్యమాన్ని విడిచిపెట్టలేదని అకుంఠిత దీక్షతో పార్టీ నిర్మాణానికి ప్రజా పోరాటాల నిర్మాణానికి కృషి చేశారని అన్నారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కామంచికల్ కేంద్రంగా దొరలు పటేలు పట్వారీ భూస్వాములకు వ్యతిరేకంగా పేదల పక్షాన పోరాటం చేశాడని మంచి కంటి పోరాట మార్గం సదా ఆదర్శమని ఆయన కొనియాడారు. పేదల రాజ్యం కోసం మంచి కంటే పరితపించాడని అలాంటి రాజ్యం కోసం పోరాటాలు చేయడమే మంచి కంటికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, భూక్య రమేష్, యాస నరేష్, నాయకులు డి వీరన్న, రమేష్, వై వెంకటేశ్వరరావు, అభిమిత్ర, విజయ్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నీ విజేతలుగా ఫైర్ టీమ్



పినపాక సూర్య (మేజర్ న్యూస్)-

పినపాక, ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఆరు రోజులుగా గోపాలరావు పేట గ్రామంలోని క్రీడా మైదానంలో నిర్వహించిన జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా అగ్నిమాపక జట్టు నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో అగ్నిమాపక జట్టు, బిటిపిఎస్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ జట్టు తలపడ్డాయి. ఈ పోటీలో తొలుత బ్యాటింగ్ చేసిన బిటిపిఎస్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ జట్టు నిర్ణీత పది ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి 68 పరుగులు సాధించగా, 69 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన అగ్నిమాపక జట్టు నాలుగు బంతులు మిగిలి ఉండగానే మూడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్ లో అద్భుత ప్రదర్శన కనబరిచిన అగ్నిమాపక జట్టు క్రీడాకారుడు మధు కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించగా, టోర్నీ ఆసాంతం అద్భుత ప్రదర్శన కనబరిచిన బిటిపిఎస్ క్రీడాకారుడు రమేష్ కి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు లభించింది. విజేతలకు పినపాక తహశీల్దార్ అద్దంకి నరేష్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నరేష్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా జర్నలిస్టు కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అన్నారు. అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులను ఒక వేదిక మీదకు తీసుకువచ్చే విధంగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం వలన ప్రభుత్వ శాఖల ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుంది అన్నారు. నిత్యం విధి నిర్వహణలో ఎంతో బిజీగా ఉండే ప్రభుత్వ ఉద్యోగులు ఇలాంటి క్రీడలలో పాల్గొనడం వలన మానసికంగా ప్రశాంతంగా ఉండవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక అధికారి క్రాంతి కుమార్, ఎంపీవో వెంకటేశ్వరరావు, ఎన్.ఆర్.ఐ. కూనారపు ప్రసాద్, వినోద్ కుమార్, సతీష్ రెడ్డి, వెంకటరెడ్డి, ప్రెస్ క్లబ్ సభ్యులు బిల్లా నాగేందర్, భూరా శంకర్, కీసర సుధాకర్ రెడ్డి, అత్తే లక్ష్మీనారాయణ, ముక్కు మహేష్ రెడ్డి, సనప భరత్, కొంపెల్లి సంతోష్, గాడుదల దిలీప్, నగేష్, కోటి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

# టియుసిఐ, జిల్లా మహాసభను జయప్రదం చేయండి

- కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక చర్యలను తిప్పికొడదాం.

-వేతన పెంపుదలపై పోరాడుదాం, -కార్మిక వర్గానికి టియుసిఐ పిలుపు.

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-**

సింగరేణిలో ఇతర రంగాల్లో పనిచేస్తున్న పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోశాధికారి పి సతీష్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధమ మహాసభ ఈనెల 16న కొత్తగూడెంలో ఉర్దూగర్లో జరుగుతుందని ఈ సభకు కార్మిక వర్గం హాజరై జయప్రదం చేయాలని కోరుతూ శనివారం కొత్తగూడెంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల అడ్డాలో మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లను ఉద్దేశించి టియుసిఐ జిల్లా కోశాధికారి పి ఎస్ సి డబ్ల్యూ రీసన్ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణి కాంటాక్ట్ కార్మికుల శ్రమను దోచుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యం ఎప్పటికైనా కళ్ళు తెరిచే కాంటాక్ట్ కార్మికుల శ్రమకుదగిన వేతనం ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టర్లకు ప్రతినెల 7వ తేదీ లోపు వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని



కార్మికుల మాస్టర్ షిఫ్టు కచ్చితంగా ఇచ్చే విధంగా సీఎం పిఎఫ్ లెక్కలు జమలు చెప్పే విధంగా చూడాలని కోరారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్స్ ను కాంటాక్ట్ కార్మికుల కేటాయించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడిచిందన్నారు. కనీసం సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు పెంచకపోవడం సరికాదన్నారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో టియుసిఐ జిల్లా

# పెద్దమ్మగుడిలో 3వ రోజు శ్రీ శివాలయ ప్రతిష్ఠ, మహాకుంభాభిషేక మహోత్సవాలు

- ఘనంగా ప్రతిష్ఠామూర్తుల గ్రామోత్సవము ఊరేగింపు







**పాల్వంచ రూరల్,సూర్య (మేజర్ న్యూస్)-**

మండలపరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసి యున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆవరణలో నూతనముగా నిర్మించిన శ్రీ శివాలయంలో శ్రీ స్వామివారి, పరివార దేవతా సహిత జీవధ్వజ పాంచాహ్నిక దీక్షా ప్రతిష్ఠాపన, అమ్మవారి పంచమ పుష్కర (షష్టాబ్ది) పూర్వక మహాకుంభాభిషేక మహోత్సవములు ఈనెల 6వ తేదీనప్రారంభించబడినవి. 3వ రోజు శనివారం ప్రతిష్టా మహోత్సవములో "గణపతిపూజ, కర్మణ:పుణ్యాహవచనము, పంచామృత పంచ గవ్య అధివానము, మూలమంత్ర హోమములు, ప్రతిష్టా మూర్తులకు పంచామృతాభిషేకమును నిర్వహించారు. మహిళ భక్తులచే సామూహిక కుంకుమపూజ నిర్వహించారు. సామూహిక కుంకుమార్చన, చండీహోమం చతుర్దిక్షసహిత సర్వతో భద్ర మంటపహోమ ములు, నీరాజన మంత్రపుష్పం చతుర్వేద స్వస్తి తీర్థప్రసాద వినియోగం జరిగినవి. "ఈ సందర్భంగా 100 మంది మహిళ భక్తులు పాతపాల్వంచ నుండి కాలినడకగా వచ్చి అమ్మవారికి సారె సమర్పించారు. మధ్యాహ్నం ప్రభూత బలిహరణ అనంతరం కోలాటం, కేరళ బ్యాండ్, అమ్మవారి అవతరములతో ప్రతిష్టామూర్తుల గ్రామోత్సవము నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమములను బ్రహ్మశ్రీ అవధానుల శివసంతోష్కుమార్ శర్మ బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా ఆదివారం ఉదయం 8-30 గంటలకు గణపతిపూజ, కర్మణ: పుణ్యాహవచనము, పంచామృత పంచగవ్య అధివానము మూలమంత్ర హోమములు, అనంతరం తీర్థప్రసాద వినియోగము. సాయంత్రం నంబర హోమములు, అంగహోమములు, పుష్పాధివాసము, వలాధివానము, హిరణ్యాధివాసము, శయ్యాధివానము,నీరాజన మంత్రపుష్పం, చతుర్వేదస్వస్తి, అనంతరం తీర్థప్రసాద వినియోగం నిర్వహించబడును.

# తల్లాడ తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన వి. సురేష్ కుమార్

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:**

తల్లాడ నూతన తహసిల్దారుగా వి. సురేష్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆఫీస్ సిబ్బంది నూతన తహసిల్దార్ కు స్వాగతం పలికారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఇంచార్జ్ తహసిల్దార్ ఎ. వనజ నిజామాబాద్ బదిలీపై వెళ్లడంతో కూసుమంచి మండలం నుండి వి. సురేష్ కుమార్ బదిలీపై వచ్చి తల్లాడ తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టారు.



# పిట్టల శ్వేతను సన్మానించిన ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-**



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లో జిఎంగా పని చేసి రిటైర్ అయిన బి హరి గోపాల్ కూతురు పిట్టల శ్వేత ప్రపంచంలోనే పేరుగాంచిన బహుళ జాతి కంపెనీ అయినా వెలాసిటీ క్లినికల్ రీసెర్చ్ లో డైరెక్టర్ గా పని చేస్తూ, తన భారతదేశ పర్యటనలో భాగంగా కొత్తగూడెంకి వచ్చారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో గల సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలకు ఆహ్వానించారు .సింగరేణి పాఠశాల తరపున శ్వేత ని ఘనంగా సన్మానించారు. పాఠశాలలో చదివే ఆరు నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు శ్వేతా మేడం చేత పిల్లల కెరియర్ గైడెన్స్, ఉన్నత చదువులలో కోర్సు లేక ప్రాముఖ్యతను భవిష్యత్తులో విదేశాలలో ఉన్నత చదువులు చదువుకొనుటకై వారికి కావలసిన సలహాలు సూచనలను ఇప్పించారు. శ్వేత ఇదే ప్రాంతంలో పుట్టి పెరిగి ఇదే సింగరేణి పాఠశాలలో చదువుకొని అత్యున్నత స్థాయిలో ఒక కంపెనీకి డైరెక్టర్ హోదాలో అమెరికా లాంటి దేశంలో ఉండటం మనకు గర్వకారణం అని ఎడ్యుకేషన్ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలేజీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ . సాయి సుజాత, సీనియర్ ఉపాధ్యాయుడు డి ఫూల్ సింగ్,ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో ఘనంగా రాష్ట్రస్థాయి మాస్టర్ బ్యాట్మెంటన్ పోటీలు

- ఏ లోటు లేకుండా నిర్వహిస్తున్నాం.

- బ్యాట్మెంటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ సావిత్రి.

**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-**



కొత్తగూడెంలో 10వ రాష్ట్రస్థాయి మాస్టర్ బ్యాట్మెంటన్ పోటీలు భద్రాద్రి కొత్తగూడెం బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుధా కర్ రెడ్డి మెమోరియల్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో 35 ,75 యేండ్లు పైబడిన మెన్ అండ్ ఉమెన్ పోర్ట్ ఈ పోటీల్లో సుమారు 500 మంది హాజరయ్యారు. కొత్తగూడెంలోని హనుమాన్ ఇండోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి పోటీలు జరగడం ఇదే మొదటిసారి. విన్నర్స్ రన్నర్స్ కి సర్టిఫికెట్స్ , మెమొంటెస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం బ్యాట్మెంటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డాక్టర్ సావిత్రి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాసపల్లి రాజేందర్ ప్రసాద్, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శి బరిగెల భూపేష్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనీలు (పిఈటిలు) లావణ్య, రేణుక ,బ్యాడ్మింటన్ సీనియర్ ప్లేయర్స్ అర్జున్ రెడ్డి, సునీల్ కుమార్ ,శివ నాగరాజు, ఫణి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)-**



మండలం బాలరాజుగూడెం గ్రామంలో కొమరం వెంకటేష్,రుక్మిణి దంపతుల కుమారుడి వివాహ వేడుకలో జారె ఆదినారాయణ పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.సత్తుపల్లి పట్టణంలో ఎమ్మెల్యే మిత్రుడు బజ్జూరి వెంకటేశ్వరరావు కుమార్తె నిశ్చయతాంబూలాల వేడుక యంఆర్ గార్డెన్స్ లో బచ్చు శ్రీనివాసరావు, మీనాకుమారి దంపతుల కుమారుడు మురళీకృష్ణ, భార్గవి ల వివాహవేడుక సాయిబాలాజీ ఫంక్షన్ హాల్లో గాయం వెంకటేశ్వర్లు, సరితాజ్యోతి దంపతుల కుమారుడి వివాహవేడుకలలో పాల్గొని నవదంపతులను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..